TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 21 | శుక్రవారం, జనవరి 23, 2026 | పేజీలు - 8 | వెల : రూ. 4 /-



## గ్రీన్‌లాండ్‌పై నాటోతో డీల్

- గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్ భద్రతపై నాటోతో కీలక ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్ సిద్ధం
- ఇది భద్రతకు సంబంధించిన ఒప్పందమేనన్న ట్రంప్
- ఒప్పందం నేపథ్యంలో ఫిబ్రవరి 1 నుంచి సుంకాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- ఈ డీల్ శాశ్వతమైందని, 99 ఏళ్ల లీజు కన్నా ఉత్తమమని వ్యాఖ్య
- నాటో దేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాయని ట్రంప్ ప్రశంస

దావోస్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. గ్రీన్‌లాండ్, మొత్తం ఆర్కిటిక్ ప్రాంత భద్రత విషయంలో నాటోతో ఒక కీలక ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్ కుదిరినట్టు ఆయన వెల్లడించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఈ విషయాన్ని ప్రకటించారు.

## మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ




దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందా లు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది.రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

- దావోస్‌లో టాటా గ్రూప్‌తో పలు కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ఒప్పందం
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కానున్న టాటా
- హైదరాబాద్ క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా చేయూత
- పుణ్యక్షేత్రాల్లో హో టళ్ల నిర్మాణానికి టాటా ఆసక్తి



## అనంత్ అంబానీ చేతికి రూ. 12.5 కోట్ల వాచ్..

వంతార' స్ఫూర్తితో అద్భుత రూపకల్పన

- అనంత్ అంబానీ కోసం జాకబ్ అండ్ కో ప్రత్యేక వాచ్
- ఆపరా వంతార గ్రీన్ కామో గా నామకరణం
- వాచ్ మధ్యలో అనంత్ చిన్న ప్రతిమ, సింహం, పులి బొమ్మలు
- దాదాపు 400 రత్నాలు, వజ్రాలు పొదిగి, పచ్చటి అడవిని తలపించేలా వాచ్
- వంతార వన్యప్రాణి సంరక్షణ కేంద్రం స్ఫూర్తితో రూపకల్పన

ఢిల్లీ,: రిలయన్స్ ఇండస్ట్రీస్ వారసుడు అనంత్ అంబానీ మరోసారి తన విలాసవంతమైన చేతి గడియారంతో వార్తల్లో నిలిచారు. ఆయన కోసం ప్రముఖ లగ్జరీ బ్రాండ్ జాకబ్ అండ్ కో ప్రత్యేకంగా తయారు చేసిన 'ఆపరా వంతార గ్రీన్ కామో' వాచ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దీని విలువ సుమారు 1.5 మిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో రూ.12.5 కోట్లు. ఇది కేవలం ఒక వాచ్ మాత్రమే కాదు, అనంత్ వన్యప్రాణి సంరక్షణ అభిరుచికి, ఆయన కలల ప్రాజెక్ట్ 'వంతార'కు ప్రతిబింబంగా నిలుస్తోంది. ఇది కేవలం వాచ్ కాదు.. ఒక అద్భుత కళాఖండం. ఈ వాచ్ రూపకల్పన అద్భుతంగా ఉంది. వాచ్ డయల్ మధ్యలో చేతితో..



## భోజ్‌శాలపై సుప్రీం కీలక ఆదేశాలు

**ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి**

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ మతస్థులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది.

దావోస్: దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్ లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్యాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది.
రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది.



## భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

రూ.5వేల కోట్ల పెట్టుబడులు..

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

- అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం
- ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినేత కౌంటర్

మాస్కో : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు.



## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు.. తీర్పును వాయిదా వేసిన హైకోర్టు


- తీర్పు కాపీ సిద్ధం కానందున వాయిదా వేసిన ధర్మాసనం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కు వాయిదా
- ఇప్పటికే 562 మందికి నియామక పత్రాల జారీ

హైదరాబాద్,: తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన తీర్పును హైకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈరోజు విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్, తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని న్యాయవాదులకు తెలియజేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో సింగిల్ బెంచ్ గ్రూప్-1 ఫలితాలను రద్దు చేసి, తిరిగి మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అయితే, ఆ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించి, నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ప్రభుత్వం 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది. దీంతో తుది తీర్పు ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.




## తెలంగాణకు టాటా గ్రూప్ అండ

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు.



## రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసిన భారత్

వాషింగ్టన్ :రష్యా నుండి చమురు కొనుగోలుచేసేదేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్25శాతం టారిఫ్‌లు విధించడంతో ..భారత్ రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసిందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. బుధవారం బెసెంట్ మీడియాతో మాట్లాడారు. "ఉక్రెయిన్‌తో వివాదం ప్రారంభమైన తర్వాత భారత్ రష్యా నుండి చమురును కొనుగోలు చేయడం ప్రారంభించింది. కానీ ట్రంప్ వారిపై 25శాతం సుంకం విధించా రు. భారత్ రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేసింది" అని పేర్కొన్నారు. సెనెటర్ లిండ్సే గ్రాహం ప్రవేశపెట్టిన బిల్లుపై మాట్లాడుతూ.. ఈ బిల్లును సెనెటర్ గ్రాహం సెనెట్ ముందు ఉంచిన ప్రతిపాదన అని, అది ఆమోదం పొందుతుందా లేదా అనేది చూడాల్సివుందని అన్నారు.అయినప్పటికీఅధ్యక్షుడు ట్రంప్ కు ఆ అధికారం అవసరం లేదని, ఆయన ఐఇఇపిఎ కింద చేయగలరని తాము విశ్వసిస్తున్నామని అన్నారు. కానీ సెనెట్ ఆయనకు ఆ అధికారాన్ని ఇవ్వవచ్చని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేయడం ద్వారా యూరప్ దేశాలు ఉక్రెయిన్‌పైయుద్ధానికి నిధులు సమకూర్చాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ యూరప్ రష్యన్ చమురును కొనుగోలు చేస్తోందని,ఇప్పుడు లేదా నాలుగేళ్ల తర్వాతైనా.. వారిపై వారు యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్నారని బెసెంట్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి



కొమురం భీం, జనవరి22 : ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

శుక్రవారం
జనవరి 23, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ప్రజల క్షేమమే పోలీసుల లక్ష్యం: ఇల్లందు డీఎస్పీ చంద్రబాను




**నమస్తే భారత్**: టేకులపల్లి, జనవరి 22రోడ్డు భద్రతపై అవగాహన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం.టేకులపల్లి:ప్రజల రక్షణ కోసం మరియు నేరాల నియంత్రణలో భాగంగా నిరంతరం ప్రజలను అప్రమత్తం చేయడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని ఇల్లందు డివిజన్ డీఎస్పీ చంద్రబాను తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు,గురువారం టేకులపల్లి మండలంలోని బీ కాలనీ తండా ప్రధాన రహదారిపై పోలీసులు వాహన తనిఖీలు(కార్డెన్ సెర్చ్)నిర్వహించారు. భద్రత కోసం తనిఖీలు:ఈ తనిఖీల్లో భాగంగా వాహనదారులకు అవసరమైన పత్రాల గురించి వివరించడంతో పాటు,సరైన ధృవీకరణ పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలు మరియు 1 ఆటోను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.వాహనదారులు నిబంధనలు పాటించడం వల్ల రోడ్డుపై ప్రయాణం సురక్షితంగా ఉంటుందని డీఎస్పీ పేర్కొన్నారు.ప్రాణ రక్షణే పరమావధి–'అరైవ్ అలైవ్':రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంపై డీఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు."ప్రతి ప్రాణం ఎంతో విలువైనది..నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల కుటుంబాలు తీరని శోకానికి గురవుతున్నాయి.మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి"అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే 'గుడ్ సమారిటన్' (మంచి మనసున్న వ్యక్తులు) కు ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ పూర్తి రక్షణ కల్పిస్తుందని ప్రమాదం జరిగినప్పుడు సాక్ష్యాలు,కోర్టులంటూ భయపడకుండా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడే వారిని వేధించకూడదని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని,వారిని పోలీస్ శాఖ అభినందిస్తుందని పేర్కొన్నారు.అప్రమత్తంగా ఉందాం – నేరాలను అడ్డుకుందాం:ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల



ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,ఏదైనా పొరపాటు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫిర్యాదు చేయాలని సూచించారు .గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు భద్రతకు భరోసానిస్తుందని తెలిపారు.పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని అందిస్తూ గ్రామాల్లో శాంతియుత వాతావరణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందు సీఐ తాటిపాముల సురేశ్?,టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ,గుండాల సీఐ తిరుపతి, టేకులపల్లి మరియు బోడు ఎస?లు రాజేందర్,శ్రీనివాసరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిపెడ లో.సూర్యాపేట బైపాస్ రోడ్డు వద్ద బస్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేయాలి



**నమస్తే భారత్:**–మరిపెడమహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామం మీదుగా సూర్యాపేట వెళ్ళే దారి లో బైపాస్ పాయింట్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. మరిపెడ, గుండెపూడి, కాకర వాయు సమీప గిరిజన తండా వాసులు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వివిధ వ్యాపార, వాణిజ్య వర్గాల వారితో పాటు రైతులు ఉన్నత విద్యాభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం సూర్యాపేట బైపాస్ పాయింట్ వద్ద ఆర్టీసీ వారు రిక్వెస్ట్ స్టాప్ బోర్డు ఏర్పాటు చేయటం తో పాటు బస్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# సొంత ఊరిలోనే ఉపాధి.. వలసల నివారణే మా ధ్యేయం!

**-టేకులపల్లిలో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ బోడ బాలు నాయక్**





**నమస్తే భారత్** : టేకులపల్లి, జనవరి 22బతుకుదెరువు కోసం గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి రాకూడదని,గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు చేతినిండా పని కల్పించి,వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' స్థానికంగానే ఉపాధి పొంది సొంత ఊరి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని టేకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బోడ బాలు నాయక్ అన్నారు.బుధవారం టేకులపల్లి గ్రామ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూలీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.వలసలకు చెక్:కూలీలు పనుల కోసం పట్టణాలకు వలస వెళ్లి ఇబ్బందులు పడకుండా,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మన ఊరిలోనే పని చేసుకుంటూ కుటుంబాన్ని సాదుకోవచ్చని భరోసా ఇచ్చారు.గ్రామ వికాసం: ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామ సంపద పెరుగుతుందని,చెరువుల పూడికతీత,సాగునీటి కాలువల మరమ్మతుల వల్ల భవిష్యత్తులో రైతులకు కూడా మేలు జరుగుతుందని తెలిపారు.అధికారులకు పనుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని,కూలీలకు వేతనాల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి మరియు సిబ్బందికి సూచించారు.కూలీల యోగక్షేమాలే ముఖ్యం:ఎండలు పెరుగుతున్న దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు,నీడ వంటి కనీస వసతులు కల్పించాలని సర్పంచ్ ఆదేశించారు.అనంతరం కూలీలతో కలిసి పార పట్టి పనిని ప్రారంభించి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.సర్పంచ్ తీసుకుంటున్న ఈ చొరవ పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం ఐదు వార్డులకు పోటీ

**-జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య వెల్లడి**

**నమస్తే భారత్** :–మరిపెడత్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ పురపాలక సంఘం ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డులలో పోటీ చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రకటించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ లో 15 వార్డులు ఉండగా, అందులో ఐదు వార్డులకు గాను సిపిఎం స్వతంత్రంగా పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి అనుకూలంగా ఉన్నవారికి మద్దతునిస్తామని ప్రకటించారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సీతారాంపురం ఇందిరా నగర్ కాలనీ, రామ విలాస్ బజారు. మైనార్టీ కాలనీ, హౌసింగ్ బోర్డు, తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా బిఆర?స్, కాంగ్రెస్ పార్టీ లు మున్సిపాలిటీ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వచ్చిన కోట్ల రూపాయల నిధులను ఏం చేశారో బహిరంగంగా ప్రకటించాలని సవాల్ చేశారు. 465 సర్వే నెంబర్లు పేదలు కట్టుకున్న ఇండ్లను తొలగించాలని ఆనాటి పాలకులు తీవ్ర ప్రయత్నం చేయగా సిపిఎం ఎర్రజెండా వారికి అండగా నిలబడి గుడిసెలను కాపాడిందన్నారు.



వర్షం వస్తే కాలనీలన్నీ బురదమయంగా మారుతున్నాయని ఇన్నేళ్లయిన పార్టీలు మారుతున్నాయి ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అభివృద్ధి మాత్రం జరగడంలేదని వీరయ్య మండిపడ్డారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం ను ఆదరించాలని, మున్సిపల్ వ్యాపారస్తులపై విపరీతమైన పన్నులు వేస్తుంటే బిఆర?స్, కాంగ్రెస్ పార్టీలు వాటిని నియంత్రించలేకపోయాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం కు ప్రాతినిధ్యం కల్పిస్తే ప్రజల హక్కుల కోసం నిలబడుతుందన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, బోడ పట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, కందాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఉపాధి పోస్టర్ విడుదల

**- ఉపాధి పని ప్రతి ఒక్కరి హక్కుదాన్ని కాపాడుకుందాం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, - కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి భారం కార్పొరేట్ శక్తులకు లాభం. సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, - ఇంటింటికి ఉపాధి సిపిఎం పార్టీ సంకల్పం. కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న,**




**పత్తికొండ జనవరి 22(నమస్తే భారత్):**–ఇంటింటికి ఉపాధి పోస్టర్ను పత్తికొండ పట్టణంలోని స్థానిక కుమ్మరి వీధిలో ఉన్న ఈశ్వర్ రెడ్డి భవనం నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న, అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, సీనియర్ నాయకులు రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పని ప్రతి ఒక్కరి హక్కు దాన్ని కాపాడుకుందామని కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి భారం కార్పొరేట్ శక్తులకు లాభం అని ఇంటింటికి ఉపాధి సిపిఎం పార్టీ సంకల్పం అని వారన్నారు. 2005 కంటే ముందు గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాదిమంది వలసలు వెళ్తూ ఉన్న సందర్భంగా అనేక ఉద్యమాల కారణంగా వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని జి.రాంజీ పేరును మార్చి పథకంగా మార్చి పూర్తిగా ఉపాధి పనిని తీసివేసే దుర్మార్గమైన ఆలోచన విధానం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంటే పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పూర్తిస్థాయిలో ఈ పథకంపై ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని గగ్గోలు పెడుతున్న మన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి మాత్రం ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించలేని స్థితిలో ఉన్నారని అందుకే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలు మేటీలు తప్పనిసరిగా ఉద్యమ కార్యచరణలో భాగస్తులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్, అధ్యక్షులు రాజుల కారన్న, పి మాద రాముడు,వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుజ్జులు, శికామణి, రషీద్, లక్ష్మన్న, తిరుపాల్, చిగిలి ఈరన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# కోట వెంకటరెడ్డి కీ వర్ధంతి సభలో ఘన నివాళి యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు

**- ఠాగూర్ కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి నీ పరామర్శించిన వీరబాబు**

**నమస్తే భారత్** :–మరిపెడమహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని బురహాన్ పురం గ్రామంలో కోట మధుసూదన్ రెడ్డి తండ్రి అయినా కోట వెంకటరెడ్డి పెద్దకర్మ సందర్భంగా యుఎస?ఫ? తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ఈరోజు ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కు గిట్టుబాటు కూలి ఇవ్వాలని పలుమార్లు రైతులతో చర్చలు జరిపి కూలీలకు రేట్లు పెంచాలని కూలీలకు న్యాయం జరిగే వరకూ అండగా నిలిచిన వెంకటరెడ్డి నీ సేవలు మరువలేనివి మీరు చేసిన సేవలు చెరిగిపోనివి కోట వెంకటరెడ్డి అయినటువంటి తన కుమారుడికి.నేర్పించిన.విద్యాబుద్ధులు.కోట మధుసూదన్ రెడ్డి విద్యను పంచే కొద్ది పెరుగుతుంది అనడానికి నిదర్శనంగా నిలిచి ఠాగూర్ కళాశాలను స్థాపించి వేలాది మంది విద్యార్థులకు.విద్యాబుద్ధులు నేర్పించి వేలాదిమంది విద్యార్థులను ఒక



ఉపాధ్యాయుడు గా ఒక ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ లాయర్ అయ్యే విధంగా తీర్చిదిద్ది.వాళ్లకు ఒక జీవితాన్ని ఇచ్చారు.తల్లి తండ్రి లేని వందలాదిమంది విద్యార్థులకు తన సొంత.ఖర్చుతో. విద్యను. నేర్పించారు.వీటన్నిటికీ కారణం కోట వెంకటరెడ్డి తన తండ్రి నేర్పించిన క్రమశిక్షణ విద్యాబుద్ధులే వేలాదిమంది విద్యార్థులకు జీవితాలకు బాటలు వేస్తున్నాయి.మీ అడుగుజాడలో నడుస్తాం మీ ఆశయాలను కొనసాగిస్తాం వెంకట రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట వెంకటరెడ్డి మండల నాయకులు గ్రామ నాయకులు బురహాన్ పురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కూలీల వలసలకు చెక్.. కొత్త తండాలో 'ఉపాధి' బాటలు!

**-రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ తారాచంద్ మరియు ఏపీఓ శ్రీనివాస్**





**నమస్తే భారత్:టేకులపల్లి,జనవరి 22:**బతుకుదెరువు కోసం గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితిని అరికట్టి,శ్రమజీవులకు సొంత ఊరిలోనే పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్త తండా గ్రామ సర్పంచ్ శ్రీ తారాచంద్ అన్నారు.బుధవారం టేకులపల్లి మండలం కొత్త తండా గ్రామ పంచాయతీ పరిధిలో 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' కింద చేపట్టిన రహదారి పనులను ఆయన ఏపీఓ శ్రీనివాస్ తో కలిసి పర్యవేక్షించారు.గ్రామ వికాసానికి అడుగులు:మాలోత్ బాలు పొలం నుండి భద్రి పొలం వరకు నిర్మిస్తున్న నూతన రహదారి పనుల్లో సుమారు 72 మంది కూలీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.."కూలీలు పనుల కోసం పట్నాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా మన ఊరిలోనే పని చేసుకుని ఆర్థికంగా ఎదగాలి.మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.అధికారుల పర్యవేక్షణ ఏపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ,పనుల నమోదులోనూ,వేతనాల చెల్లింపులోనూ పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు.కూలీలకు ఎండ తగలకుండా పని ప్రదేశంలో తాగునీరు,నీడ వంటి వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్,మేట్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ మరియు అధికారుల బృందాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

# యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం విజయవంత చేయండి

**నమస్తే భారత్:**–పాలకుర్తిభారతదేశ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ -- వరంగల్ (తెలంగాణ) సహకారంతో పాలకుర్తి మండల కేంద్రంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 23 నుండి 28 వరకు జరుగుతుంది అని యూత్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్ ప్రధాన కార్యదర్శి ఎలమకంటి సందీప్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మరియు జాఫర్ ఘడ్ మండలంలో ఉన్న అన్ని గ్రామల 15సం.నుండి 29సం.యువత పాల్గొని యూత్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు అలాగే యువ మహిళా మండలి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. తద్వారా స్పోర్ట్స్ కిట్స్,భారత ప్రభుత్వం నుండి వచ్చే వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలు, నేషనల్ యూత్ అవార్డ్స్ మరియు అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమం లాంటి కార్యక్రమంలో



పాల్గొనాలి అంటే యూత్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని తెలుపడం జరిగింది. యూత్ రిజిస్ట్రేషన్ కొరకు 8897801271 ,99899 69027 నంబర్స్ సంప్రదించాల్సింది కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జీడి నరేందర్, గాదెపక గణేష్ , మహ్మద్ సలముద్దీన్, బొమ్మరబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మార్కోడు ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**నమస్తే భారత్:** భద్రాద్ర కొత్తగూడెంమార్కోడు గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, హాస్టల్ గదులు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ తదితర మౌలిక వసతులను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. మరుగుదొడ్ల పరిశీలన సమయంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, తక్షణమే చర్యలు తీసుకొని నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో పాఠశాల భవనంలో లికేజీ సమస్య ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్?ను పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్లు, వంట నిర్వహణ విధానాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన రుచికరమైన భోజనం తప్పనిసరిగా అందించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వంటకట్టెలపై ఆధారపడుతున్న పరిస్థితిని గమనించిన కలెక్టర్, గ్యాస్ సరఫరా ఏర్పాట్లకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మూడవ, ఆరవ, ఎనిమిదవ తరగతుల గదులను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యను అభ్యసించడంలో శ్రద్ధ చూపాలని, జీవిత లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమయాన్ని వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను పరిశీలిస్తూ బోర్డుపై రాయించి, పుస్తకాలు చదివించి వారి అభ్యాస స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షిత వాతావరణంతో పాటు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, పోషకాహారం తప్పనిసరిగా అందాలని తెలిపారు. పాఠశాలల నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని, చిన్న లోపం కూడా విద్యార్థుల ఆరోగ్యం మరియు భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని



అన్నారు. మరుగుదొడ్లు, నీటి సరఫరా, హాస్టల్ వసతులు ఎల్లప్పుడూ సక్రమంగా ఉండేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మార్కోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న కొత్త తరగతి గదులు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి, పది రోజుల్లోగా అన్ని పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్?ను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ఎలాంటి లోపాలు తలెత్తినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా చేపడుతున్న నిర్మాణాలకు అవసరమైన విద్యుతీకరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, రామకృష్ణ, బోధన, బోధనీ తర సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పరీక్షల గడువు 25 వరకు పొడిగింపు

## - ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్

**నమస్తే భారత్ :-**మరిపెడగురుకుల పాఠశాలలో ప్రవేశాలకు పరీక్ష గడువు ఈనెల 25 వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు నిర్మించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తుల



# రాతన గ్రామం సర్పంచ్ రిటైర్డ్ టీచర్ రాచప్ప నివాళులర్పించిన

## వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కాగంటి శ్రీదేవమ్మా



**తుగ్గలి జనవరి 22 (నమస్తే భారత్):-**మండల పరిధిలోని రాతన గ్రామంలో ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన తుగ్గలి మండలం రాతన గ్రామం సర్పంచ్ రిటైర్డ్ టీచర్ రాచప్ప స్వగృహమునందు చిత్రపటానికి వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కాగంటి శ్రీదేవి,పూలమాలవేసి నివాళు లర్పించారు. సీనియర్ నాయకుడిని కోల్పోయామని సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. వైఎస?ర్ పార్టీ జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, తుగ్గలి మండల ఉపాధ్యక్షుడు సురేష్ సురేష్,సయ్యద్ వలి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్యాక్స్‌హేవెన్స్ కాదూ ట్యాక్స్ బిల్లు కావాలి!





**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:**ప్రభుత్వాలు విధించే పన్నుల తాకిడికి తట్టుకోలేక.. పనామా, బహమాస్? వంటి ట్యాక్స్?ఫ్రీ దేశాలకు వెళ్లి అక్కడ స్థిరపడే సంపన్నుల గురించి వినే ఉంటారు! కానీ తొలిసారిగా.. 'కమాన్?, మా మీద అధిక పన్నులు వేయండి' అం టూ 24 దేశాలకు చెందిన 400 మంది సూపర్? రిచ్? కుబేరులు దావో??సలో భేటీ అవుతున్న ప్రపంచ దేశాధినేతలకు ఒక బహిరంగ లేఖ రాశారు. "టైమ్? టు విన్?.. వుయ్? మస్ట్? విన్? బ్యాక్? అవర్? ఫ్యూచర్?. లీడర్స్? ఎట్? దావోస్?, ట్యాక్స్? ద సూపర్? రిచ్? (గెలవాల్సిన సమయం.. మన భవిష్యత్తును తిరిగి పొందాలి. దావో??సలోని నాయకులారా, అత్యంత సంపన్నులపై పన్నులు విధించండి)' అనే శీర్షికతో రాసిన లేఖపై హాలీవుడ్? నటుడు మార్క్? రఫాలో ('హల్క్?' పాత్రధారి), అబిగెయిల్? డిస్నీ (వాల్ట్? డిస్నీ మనవరాలు) వంటివారు సంతకాలు చేశారు. ఇది మనకు చాలా కొత్తగా అనిపించొచ్చుగానీ.. 'పేట్రియాటిక్? మిలియనీర్స్? (దేశభక్త కోటీశ్వరులు అనొచ్చు!)' పేరిట అమెరికాలోని అత్యంత ధనవంతులు చాలాకాలంగా ఈ డిమాండ్? చేస్తున్నారు. పేదలు, అత్యంత సంపన్నుల మధ్య నానాటికీ పెరిగిపోతున్న అంతరాలను తగ్గించడానికి తమలాంటివారిపై ప్రభుత్వం అధికంగా పన్నులు విధించాలన్నది వారి డిమాండ్?. అమెరికా మిలియనీర్ల స్ఫూర్తితో కెనడా, యూకేల్లోని కొందరు మిలియనీర్లు కూడా అదే పేరుతో సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా కలిసి.. ఇదే తరహాలో పనిచేసే 'మిలియనీర్స్? ఫర్? హ్యూమానిటీ', పేదరిక నిర్మూలన కోసం అంతర్జాతీయ స్థాయిలో కృషి చేసే 'ఆక్స్?ఫామ్?' వంటి సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. దావో??సలో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు ప్రపంచం నలుమూలల నుంచీ వివిధ దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు, రాష్ట్రా ల సీఎంలు, ఆర్థిక మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లు వస్తారు కాబట్టి.. సూపర్? రిచ్?పై పన్నులు వేసేలా వారిని కోరుతూ ఈ లేఖ రాశారు. ఐదున్నర దశాబ్దాల క్రితం దావో??సలో ప్రపంచ ఆర్థిక వేదిక తొలి సదస్సు జరిగినప్పుడు మానవాళి గణనీయమైన ప్రగతి అనే ఉదయకాలం ముందు నిలబడిందని.. ఈ 55ఏళ్ల కాలంలో టెక్నాలజీ, వైద్యం, సమాచార ప్రసారం, ప్రపంచ వాణిజ్యం ఇలా అన్ని రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని లేఖలో గుర్తుచేశారు. ఈరోజు ప్రపంచ ప్రజలంద రూ గతంలో ఎన్నడూలేనంతగా (టెక్నాలజీ పరం గా) అనుసంధానమై ఉన్నామని.. అదే సమయంలో (ఆర్థికంగా) ఎప్పుడూ లేనంతగా విడిపోయి ఉన్నామన్నారు. దశాబ్దాలుగా సాగుతున్న ఆవిష్కరణల ప్రయాణం.. అసమానతలు, పర్యావరణ విధ్వంసంతోపాటే జరిగిందని గుర్తుచేశారు. ప్రపంచ జనాభాలో కేవలం 1శాతంగా ఉన్న అత్యంత సంపన్నుల





వద్ద.. మిగిలిన జనాభాలో 95శాతం మందికన్నా ఎక్కువ ధనం పోగుపడిందన్నారు. అత్యంత ధనవంతులకు, మిగతావారికి మధ్య ఉన్న ఈ తేడా రోజురోజుకూ, తరతరాలకూ పెరుగుతూపోతోందని.. అపార సంపద కలిగిన గుప్పెడు మంది అపరకుబేరులు ప్రజాస్వామ్యాలను కొనుగోలుచేశారని.. ప్రభుత్వాలపై ఆధిపత్యం సాధించారని.. పత్రికాస్వేచ్ఛను హరించారని.. టెక్నాలజీ, ఆవిష్కరణలపై పట్టు సాధించారని, పేదరికాన్ని సామాజిక అసమానతలను పెంచేశారని ఆందోళన వెలిబుచ్చారు. తమలాంటి ధనవంతులే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారంటే.. సమాజం ప్రమాదకరమైన అం చున నిలబడి ఉందన్న విషయంలో సందేహమూ లేదన్నారు. "మన ప్రజాస్వామ్యాలు, సమాజాలు, మన భవిష్యత్తు మనకు తిరిగి కావాలి. 2026లో మనం చేయాల్సింది ఇంకా చాలా ఉంది'' అని పేర్కొన్నారు. అందుకు తాము సూచిస్తున్న ప్రభావంతమైన పరిష్కారం ఒక్కటేనని.. అది అత్యంత సంపన్నులపై అత్యధికంగా పన్నులు వేయడమన్నారు.

# మేడారంకు తరలిన కంటాయపాలెం వాసులు





**నమస్తే భారత్ :-**తొర్రూరు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని కంటాయపాలెం గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాల ప్రతినిధులు అపారమైన భక్తితో మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి దర్శనం కోసం సామూహిక పాదయాత్ర మేడారం తరలి వెళ్లారు. కంటాయపాలెం గ్రామ సర్పంచ్ రాగి సంగీత జగదీశ్వరా చార్యులు ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా అమ్మవారికి ప్రార్థన చేపించి టెంకాయ సమర్పించారు. భక్తులందరూ క్షేమంగా అమ్మవారి దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని అమ్మవారిని తలుచుకొని భక్తులందరికీ అన్నదాతగా రూ. 5,116 గ్రామ సర్పంచ్ అందజేశారు. ఆనందంతో సంఘ సభ్యులు అందరూ గ్రామ సర్పంచ్ ను సన్మానించి భక్తులందరూ మేడారం బయలుదేరారు.

# కాలినడకన మేడారంకు తరలి బేడ బుడగ జంగాలు





**నమస్తే భారత్ :-**తొర్రూరుగిరిజన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే వనదేవతల పండుగ మేడారం జాతరకు తొర్రూరు నుంచి భక్తులు కాలినడకన తరలి వెళ్లారు. బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్ లో మహా మేడారం జాతర పాదయాత్ర ప్రారంభమైంది. జై మేడారం సేవాదల్ గ్రూప్ అసోసియేషన్ నిర్వాహకులు తూర్పాటి కామరాజు, తూర్పాటి యాకయ్య, తూర్పాటి సాగర్, తూర్పాటి జీవన్, రేబిల్లి కృష్ణమూర్తి, కిన్నెర మోహన్ దాదా, పస్తం శంకర్, పేర్ల సారయ్యల ఆధ్వర్యంలో దాదాపు 650 మంది భక్తులు మేడారం వరకు ఉచితంగా పాదయాత్రగా బయలుదేరారు. దాదాపు 150 కిలోమీటర్లు నడిచి తాడ్వాయి మండలంలోని మేడారం జాతరకు చేరుకోనున్నారు. 2004 నుంచి తొర్రూరు మండలంలోని బేడ బుడగ జంగాలు పాదయాత్రగా మేడారం జాతరకు తరలి వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రతినిధులు మాట్లాడుతూ. మేడారం సమ్మక్క-సారలమ్మ దర్శనానికి పది జాతరల నుంచి పాదయాత్రగా వెళ్తున్నామని, గతంలో జాతరకు వచ్చేందుకు రవాణ సౌకర్యం లేక తాతల కాలం నుంచి ఎడ్లబండ్లు, కాలినడక వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించడం అనవాయితీ గా వస్తుందన్నారు. సమ్మక్క సారలమ్మలను ఇంటి ఇలవేల్పులుగా తల్లులను కొలుస్తామన్నారు. తొర్రూరు నుంచి గతంలో 20 మందితో కలిసి కాలనడకన వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నామని,ప్రస్తుతం చుట్టు పక్కల గ్రామాల నుంచి మొత్తం 650 మంది ఐదు గ్రూపులుగా మేడారం మహాజాతరకు కాలినడకన వెళ్లి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నామన్నారు. జాతర ప్రారంభానికి ఆరురోజుల ముందు పాదయాత్ర ప్రారంభించి మేడారం చేరుకుంటామని బేడబుడగ జంగాల యువకులు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్యంపై సర్పంచ్ కమలాకర్ వినతి

**నమస్తే భారత్:** –చిన్నగూడూర్మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గుండంరాజుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గునిగంటి కమలాకర్ సంబంధిత అధికారులకు లేఖలు అందజేశారు. గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయనున్న క్లస్టర్ ఎంపికలో గుండంరాజుపల్లిని చేర్చాలని మండల వ్యవసాయ అధికారికి సర్పంచ్ గునిగంటి కమలాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో సాగు చేయడంతో పాటు భూమి సార పెరిగే అవకాశం ఉందని లేఖలో పేర్కొన్నారు. గ్రామ రైతులు ఇప్పటికే ఈ విధానంపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అదే విధంగా, నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో ప్రజారోగ్య సేవలలో మార్పులు అవసరమయ్యాయని పేర్కొంటూ పీహెచ్?సీ వైద్యాధికారికి మరో లేఖ రాశారు. ప్రస్తుతం పీహెచ్?సీ సెంటర్ దూరంగా ఉండటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున మా గ్రామమైన గుండం రాజు పల్లికి




సబ్ హెల్త్ సెంటర్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ జనాభా సుమారు 2200 మంది ఉండటంతో పాటు గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారని లేఖలో వివరించారు. ఈ పరిస్థితుల్లో గుండంరాజుపల్లి గ్రామంలోనే హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే జనాభా ప్రాతిపదికన కొత్త ఆశా వర్కర్?ను నియమించాలని సర్పంచ్ కమలాకర్ అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజారోగ్య సేవల మెరుగుదల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని చెప్పారు.

# సహకార సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న

## - రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ







**దేవనకొండ జనవరి 22 (నమస్తే భారత్):-**దేవనకొండ మండల సహకార సొసైటీ చైర్మన్ గా పల్లెదొడ్డి రాజశేఖర్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి , ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఈ కార్యక్రమంలో వైకుంఠం శివప్రసాద్, మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు, మండల కన్వీనర్ విజయవాడ భాస్కర్ గౌడ్, అలారుదిన్నె మల్లయ్య,ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, డైరెక్టర్ బండపల్లి శ్రీరాములు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**నమస్తే భారత్ :-**తొర్రూరుపాడి రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం కోరారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పలు పశువులను పరీక్షించి రైతులకు మందులు పంపిణీ చేశారు పశు వైద్యాధికారి డాక్టర్ మాధవి తో కలిసి నలుగురి రామలింగం మాట్లాడారు.సంతానో త్పత్తకి ఉపయోగపడని పాడి పశువు లను పశువైద్యుల సూచనలతో వైద్యం చేయించి సంతానానికి ఉపయోగ పడేలా చర్యలు తీసుకో వాలన్నారు. పశువుల ఎద ఇంజక్షన్? రాయితీపై రైతులకు రూ.150కు అందజే యడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 74 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు.పశువులన్నింటికీ టీకాలు తప్పనిసరిగా చేసుకోవాలని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు లంపి స్కిన్ వ్యాధి, ఈగలు, దోమలు, గోమార్లు ద్వారా వ్యాపిస్తుందని పశువులను శుభ్రంగా ఉంచుకోవడం సైపర్ మెత్రిన్ ద్రావణాన్ని 2 ఎమ్ ఎల్ ఒక లీటర్ నీటిలో పిచికారి చేయడం వలన వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న టీకాలను విధిగా రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు పశు వులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించి పశువులకు ఖనిజలవన మిశ్రమాన్ని మందులను ఉచితంగా అందజేశారు ఈ శిబిరంలో లంపస్కిన్ వ్యాధి టీకాలు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు గ్రామ పాడి రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అక్షర చైతన్యానికి మారుపేరుగా 'గ్రంథాలయ బాట'

## - చారిత్రక స్ఫూర్తితో టేకులపల్లిలో వినూత్న కార్యక్రమం



**నమస్తే భారత్**:టేకులపల్లి, జనవరి 22 తెలంగాణ గడ్డపై అక్షర విప్లవానికి నాంది పలికిన గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తి నేటికీ సజీవమని టేకులపల్లి శాఖ గ్రంథాలయం నిరూపించింది.భారత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలను మేల్కొల్పిన గ్రంథాలయాల ప్రాముఖ్యతను నేటి తరానికి అందించే లక్ష్యంతో నిర్వహించిన "గ్రంథాలయ బాట"(ప్రజల వద్దకు గ్రంథాలయం)కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది.చారిత్రక నేపథ్యం:అక్షరమే ఆయుధంగా ..తెలంగాణలో గ్రంథాలయ ఉద్యమం కేవలం పుస్తకాలకే పరిమితం కాలేదు; అది ప్రజల్లో సామాజిక,సాంస్కృతిక మరియు రాజకీయ చైతన్యాన్ని రగిలించిన ఒక శక్తివంతమైన సాధనం.సురవరం ప్రతాపరెడ్డి గారు దీనిని తెలంగాణలో "తొలి ఉద్యమం"గా అభివర్ణించారు. ఆనాడు కొమురరాజు లక్ష్మణరావు గారు 1901లో స్థాపించిన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం ఈ ఉద్యమానికి పితామహుడిగా నిలిచింది.అదేవిధంగా అయ్యంకి వెంకటరమణయ్య,వావిలాల గోపాలకృష్ణయ్య,పాతూరి నాగభూషణం వంటి మహనీయులు సంచార గ్రంథాలయాలు,మొబైల్ రిక్షాల ద్వారా విజ్ఞానాన్ని ప్రజల ఇంటి ముంగిటకు చేర్చారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నేడు టేకులపల్లి గ్రంథాలయం ప్రజల వద్దకు వెళ్తోంది.ముఖ్య అతిథుల సందేశంఈ వినూత్న కార్యక్రమాన్ని గోలియా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ లాకావత్ నాకా నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలం లోని విద్యార్థులు,యువత ఈ అవకాశాన్ని వాడుకుని గ్రంథాలయాల్లో ఉన్న అపారమైన కాంపిటేటివ్ పుస్తకాలను చదువుకోవాలని పిలుపునిచ్చారు.డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ శ్రావణి: గ్రంథాలయం యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అద్భుతమైన వేదిక అని కొనియాడారు.శ్రీమతి బసవమ్మ (జూనియర్ కాలేజ్): ప్రజల



వద్దకు వెళ్లి గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు.ఎం. శ్రీనివాసరావు (హెడ్మాస్టర్):జ్ఞాన సముపార్జనకు పుస్తకాలే సరైన మార్గమని,విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయాన్ని సందర్శించాలని కోరారు.పాల్గొన్న ప్రముఖులుఈ విజ్ఞాన యాత్రలో చుక్కలి బోర్డు సర్పంచ్ బానోత్ రామా నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్,మాజీ ఎంపీటీసీ భూక్యా బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.గ్రంథ పాలకుడు ఆర్.నాగన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.**:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...నియోజకవర్గ ప్రజలు అనారోగ్యంతో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేసిన వారికి సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం? జరిగింది. అట్టి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా సంబంధితలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# సాధన విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నేడు అక్షరభ్యాస మహోత్సవానికి ఆహ్వానం

## - కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ



**తుగ్గలి జనవరి 22 (నమస్తే భారత్):** సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, తుగ్గలి వారి తరపున హృదయపూర్వక శుభాభివందనాలు జ్ఞానానికి ప్రతీక అయినా సరస్వతి పూజ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, మా పాఠశాలలో వేద పండితుల మధ్య అక్షరాభ్యాస మహోత్సవం 2026 నిర్వహించబడుతున్నది అని మీకు ఆనందంగా తెలియజేస్తున్నాము.సమయం: ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభమగును సాధనవిద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ పవిత్ర దినాన్ని చిన్నారులకు విద్యాభ్యాసానికి తోలి అడుగు అయిన అక్షరభ్యాస కార్యక్రమం జయప్రదంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొని, సరస్వతి దేవి ఆశీస్సులు పొందుటకు నీ కుటుంబ సభ్యులతో సహా హాజరై ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని కోరారు మీ అమూల్యమైన హాజరు మా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుంది అన్నారు.

# వీబీ-జి రామ్ జీ చట్టం 2025తో వలసలు పెరిగే ప్రమాదం...

# MGNREGAను యధాతథంగా అమలు చేయాలి

## - సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు

**తుగ్గలి జనవరి 22 (నమస్తే భారత్):**-తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పని గురించి అవగాహన కల్పించారు,కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదలకు సంబంధించిన ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి దాని స్థానంలో జి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు, జి రాంజీ పథకానికి-చట్టానికి గల తేడాని కూలీలకు వివరించారు.వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకం వద్దు 2025లో వచ్చిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ చట్టం కావాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి,శ్రీరాములు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విబి జి రాంజీ పథకాన్ని ఎన్ డి ఏ ప్రభుత్వం తీసుకురావడం వెనుక 2005లో వామ పక్షాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ



చట్టాన్ని పూర్తిగా రూపుమాపి కొన్ని రోజుల తర్వాత వీబి జి రాంజీ పథకాన్ని కూడా పూర్తిగా ఎత్తివేసే కుట్ర పన్నుతున్నారని దీన్ని గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పని చేసే ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు శ్రీరాములు ఉపాధి పని కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల ద్వారా జాగ్రత్తగా ఉండాలి

కమాన్ పూర్: సైబర్ మోసాల ద్వారా జాగ్రత్తగా ఉండాలని షీ టీమ్స్ సభ్యురాలు మౌనిక అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలరక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తా లో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# శ్రీ కుసుమ హరినాథ్ బాబా లీలా కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావుకు ఆహ్వానం


**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.**: .శ్రీ కుసుమ హరినాథ్ బాబా వారి దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో స్థానిక "ఎమ్మెల్యే" డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి కళ్యాణ ఆహ్వాన "పత్రిక" అందజేయడం జరిగిందిదేవాదాయ-దర్మదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం పట్టణం లో ప్రముఖ పుణ్యక్షేత్రం మైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం సమీపంలోని రంగనాయకుల గుట్టపైన ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవాలయంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా కుసుమ కుమారి దేవి ల లీలా కళ్యాణం25/1/2026 ఆదివారం ఉదయం 10 గంటలకు కళ్యాణం మహోత్సవం సందర్భంగా స్థానిక "ఎమ్మెల్యే" డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి కి కళ్యాణం ఆహ్వాన "పత్రిక" ఇవ్వటం జరిగింది మరియు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ "సర్పంచి"పునేం కృష్ణా గారికి "ఉప" సర్పంచి రత్నం కవిత గారికి ఆహ్వాన పత్రిక అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవస్థానం పాలకమండలి చైర్మన్ యక్కటి శ్రీనివాసరావు.డైరెక్టర్లు తంబళ్ల కృష్ణార్జున రావు. అర్చకులు శ్రీ రంగం నరసింహ చార్యులు. డైరెక్టర్లు పునుగుపాటి సీత.తంగిళ్ళ సుజాత పాల్గొన్నారు







# పాఠశాల విద్యలో కీలక మార్పు..



- సీబీఎస్ఈ విద్యార్థులకు 3వ తరగతి నుంచే ఏఐ బోధన
- 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం అమలు
- దేశవ్యాప్తంగా 31 వేల పాఠశాలల్లో ఏఐ సబ్జెక్టు పరిచయం
- 6వ తరగతి నుంచి ఏఐని స్కిల్ సబ్జెక్టుగా బోధించనున్న వైనం
- కోటి మంది ఉపాధ్యాయులకు ఏఐ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ

హైదరాబాద్: దేశంలో పాఠశాల విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పునకు సిద్ధమైంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పరిధిలోని పాఠశాలల్లో 3వ తరగతి నుంచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పాఠాలను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం 2026-2027 విద్యా సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 31 వేల పాఠశాలల్లో అమల్లోకి రానుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చిన్న వయసులోనే ఏఐ ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఏఐ సహాయంతో భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం, గణిత సమస్యలను పరిష్కరించడం వంటి వాటితో పాటు, చాట్‌బోట్ ప్రాంప్ట్‌లు, లాంగ్వేజ్ మోడల్స్, జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక టెక్నాలజీల గురించి బోధించనున్నారు. 3వ తరగతి నుంచి ప్రాథమిక అంశాలను పరిచయం చేసి, 6వ తరగతి నుంచి ఏఐని ఒక నైపుణ్య సబ్జెక్టుగా (స్కిల్ సబ్జెక్ట్) కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయంపై కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, "చిన్న వయసులోనే విద్యార్థులలో టెక్నాలజీ పట్ల అవగాహన పెంచాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం" అని స్పష్టం చేశారు. ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇప్పటికే ఒక పైలట్ ప్రాజెక్టును నడుపుతున్నామని, ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఏఐ టూల్స్‌ను వినియోగిస్తున్నా రని ఆయన వివరించారు. దేశంలో ఉన్న దాదాపు కోటి మంది ఉపాధ్యాయులకు ఏఐ టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను కూడా చేపట్టనున్నట్లు సంజయ్‌కుమార్ తెలిపారు. దీనివల్ల ఉపాధ్యాయులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

## - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి


## - 9వ వార్డు బిఆర?స్ అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరిక

**నమస్తే భారత్ :**-తొర్రూరురాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని బిఆర?స్ వార్డు అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్ (కవర్ల శీను) తో పాటు సుమారు 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. 2000 కోట్లు నిధులు మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. రాబోయే మున్సిపల్



ఎన్నికల్లో 16 వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవడం కాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కందడి అచ్చిరెడ్డి, బిజ్జాల అనిల్, పంజా కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ద్వారా 'కల్లాల' నిర్మాణం



హైదరాబాద్,: 'తేమశాతం' నిబంధనలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వరి ఆరబెట్టే యంత్రాలు సైతం తక్కువగా ఉండడంతోరోజుల తరబడి వేచిచూస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నదా తల ఇబ్బందులను దూరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిం ది. ఉపాధి హామీ నిధులతో రైతులు తమ ఇండ్లు, పొలాల వద్ద ధాన్యం ఆరబెట్టుకునేందుకు కల్లాలు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. నాలుగేళ్ల క్రితమే కేంద్రం ఈ అవకాశమిచ్చినా.. రైతులు ముందుకు రాలేదు. అయితే ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ప్రభుత్వం సూచించడంతో ఇండ్లు, పొలాల వద్ద కల్లాల నిర్మాణానికి ముందుకు వస్తున్నారు.

ఆరబెట్టుకునేందుకు అష్టకష్టాలు: రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. రహదారులు, ఇంటి ముందు ఖాళీగా ఉన్న ఇరుకు స్థలాల్లో ధాన్యం రాశులు పోస్తూ ఆరబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే కోతులు, వర్షాల వల్ల నష్టం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం నిల్వ చేస్తుండటంతో కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు జరిగిన ప్రాణాలు పోయిన ఘటనలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ ద్వారా ధాన్యం ఆరబెట్టుకునే కల్లాల నిర్మాణానికి కేంద్రం అవకాశం కల్పిస్తుండడంతో.. రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తున్నారు.


మూడు రకాల కల్లాలు..: జాబ్ కార్డు పొందిన సన్న, చిన్న కారు రైతులు మూడు రకాల కల్లాలు నిర్మించుకునే అవకాశం ఉంది. 50 చదరపు మీటర్ల లోపు చేస్తే రూ. 56 వేలు, 60 చదరపు మీటర్ల లోపు చేస్తే రూ. 68 వేలు, 75


చదరపు మీటర్ల లోపు చేస్తే రూ. 85 వేలు అందజేస్తారు. గతంలో ఇళ్లు, పొలాల వద్ద నిర్మించుకోవాలని ప్రతిపాదనలు తీసుకొచ్చారు. అయితే దీనికి ఒక గుంట వరకు స్థలం అవసరమవుతుండడంతో గతంలో రైతులు మీదుకు రాలేదు. కానీ ఈ సారి కల్లాలు నిర్మించుకునేందుకు ముందుకొస్తున్నారు.

రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి:

గత రెండేళ్లుగా రాష్ట్రంలో రికార్డు స్థాయంలో ధాన్యం ఉత్పత్తి అవుతున్నది. సన్నాలకు బోనస్ అందజేస్తున్నప్పటి నుంచి వరిసాగు మరింత పెరిగింది. ఈ వానాకాలానికి సంబంధించి 80 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం రూ. 21,500 కోట్లు కేటాయించింది. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నందున.. తేమ 17శాతం లోపు ఉండేలా నిబంధనలు తీసుకొచ్చింది.

# డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు జరిమానాతో పాటు సామాజిక శిక్ష విధించిన భద్రాచలం జ్యూడిషియల్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి





**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.**:డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన 40 మంది వ్యక్తులను భద్రాచలం పోలీస్ వారు భద్రాచలం జ్యూడిషియల్ ప్రధమ శ్రేణి కోర్ట్ లో ప్రవేశపెట్టగా, ప్రధమ శ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ అట్టి వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్ లో మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. వీరికి జరిమానా విధించడంతో పాటు కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటించి సామాజిక శిక్ష విధించారు. ప్రధమ శ్రేణి న్యాయమూర్తి విధించిన ఈ సామాజిక శిక్ష ను పర్యావరణవాదులు, పట్టణ ప్రజలు అభినందించారు. గతంలో కూడా న్యాయమూర్తి శివ నాయక్ డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాలు శుభ్ర పరచమని శిక్షలు విధించిన విషయం విదితమే.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# విద్యార్థి సంద్రంగా డిస్ట్రిక్ట్ సైన్స్ ఎగ్జిబిషన్



బోధన్ : శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, విజ్ఞానశాస్త్రాల ప్రాధాన్యత పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్‌లోని విజయమేరి హై స్కూల్‌లో నిర్వహిస్తున్న జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థి సంద్రంగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు తమ క్రియేటివిటీ, ప్రతిభను ఆవిష్కరించే వేదికగా ఉపయోగించుకున్నారు. సైన్స్, మాథ్స్, పర్యావరణం, వ్యవసాయం, టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో సుమారు 550కి పైగా మోడళ్లు, ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్‌లు, రోబోటిక్ మోడల్స్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ టెక్నిక్స్, ఎనర్జీ కన్జర్వేషన్ ప్రాజెక్ట్‌లతో పాటు అవార్డు పొందిన ప్రాజెక్టులు సరికొత్త ఆలోచనలతో ఆకట్టుకున్నాయి. ప్రాజెక్ట్‌లను చూసేందుకు వచ్చిన వేలాది విద్యార్థులతో సైన్స్ ఎగ్జిబిషన్, స్కూల్ ఆవరణ మొత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులతో కిక్కిరిసిపోయింది. మోడళ్లను ఎలా రూపొందించారో, వాటి వెనుకున్న సైన్స్‌ను ఏకగళంగా వివరించిన విద్యార్థులు ఇతరులకు ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా సందర్శనకు వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. శానిటేషన్, తాగునీటి సౌకర్యం, భద్రత వంటి అంశాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. భవిష్యత్తు శాస్త్రవేత్తలు, పరిశోధకులను తయారుచేసే ఇలాంటి వేదికలు విద్యార్థుల కెరీర్ నిర్మాణానికి బాటలు వేస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు.

# ఈ విటమిన్లను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు..

## వారంలో రెండు సార్లు చాలు..

మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పోషకాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. పోషకాల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో విటమిన్లు కూడా ఒకటి. విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సి, డి, ఇ, కె ఇలా అనేక రకాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే రోజూ అన్ని రకాల విటమిన్లను మనం శరీరానికి అందేలా చూసుకోవాలి. అయితే విటమిన్లలో రెండు రకాలు ఉంటాయి. కొన్ని నీటిలో కరుగుతాయి.

కొన్ని కొవ్వుల్లో కరుగుతాయి. నీటిలో కరిగే విటమిన్లను మన శరీరం నిల్వ ఉంచుకోదు. అధికంగా ఉంటే బయటకు పంపిస్తుంది. కనుక ఇలాంటి విటమిన్లను మనం రోజూ తీసుకోవాలి. అదే కొవ్వులో కరిగే విటమిన్లను అయితే శరీరం నిల్వ ఉంచుకుంటుంది. కనుక ఈ విటమిన్లను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు. విటమిన్లు బి, సిలు నీటిలో కరుగుతాయి. కనుక వీటిని రోజూ తీసుకోవాలి. విటమిన్లు ఎ, డి, ఇ, కె లు కొవ్వులో కరుగుతాయి. కనుక వీటిని వారంలో 2 లేదా 3 సార్లు తీసుకుంటే సరిపోతుంది.


**ఇవి కొవ్వులో కరుగుతాయి..:** విటమిన్లు ఎ, డి, ఇ, కె లు కొవ్వులో కరుగుతాయి.మనం తినే ఆహారాల్లో ఉండేఈ విటమిన్లు మన శరీరంలో నిల్వ ఉండే కొవ్వులో కరుగుతాయి. అప్పుడు మన శరీరంలోని కొవ్వు వినియోగం అవుతుంది. అనంతరం ఆ విటమిన్లను శరీరం శోషించుకుని నిల్వ చేస్తుంది. దీంతో విటమిన్లు ఎ,డి,ఇ, కెలు మనకు లభిస్తాయి. వీటిని శరీరం శోషించుకున్న తరువాత లివర్ లేదా కొవ్వు కణజాలంలో నిల్వ ఉంచుతుంది. అవసరం అయినప్పుడు ఉపయోగించుకుంటుంది. కనుక విటమిన్లు ఎ, డి, ఇ, కె లను వారంలో రెండు సార్లు లభించేలా చూసుకుంటే సరిపోతుంది. కొవ్వులో కరిగే ఈ విటమిన్ల వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. విటమిన్ ఎ కంటిచూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**అనేక ఉపయోగాలు..:** విటమిన్ డి వల్ల రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే విటమిన్ ఇ చర్మాన్ని రక్షిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. విటమిన్ ఇ వల్ల పురుషుల్లో నపుంసకత్వ సమస్య తగ్గుతుంది. శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీని వల్ల తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే విటమిన్ కె ఎముకల నిర్మాణానికి, దృఢత్వానికి సహాయం చేస్తుంది. కనుక కొవ్వులో కరిగే ఈ విటమిన్లను మనం వారంలో రెండు సార్లు లభించేలా చూసుకుంటే సరిపోతుంది. ఇక ఈ విటమిన్లు కొవ్వులో కరుగుతాయి కనుక మన శరీరంలో కొవ్వు కూడా ఉండాల్సిందే. కొందరు అసలు కొవ్వు ఉండొద్దని భావిస్తారు. కానీ అది సరికాదు. ఎందుకంటే ఆయా విటమిన్లు కరిగేందుకు, పలు రకాల జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు కొవ్వు అవసరం అవుతుంది. కనుక శరీరంలో పరిమిత మోతాదులో కొవ్వు తప్పనిసరిగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.




**ఈ ఆహారాలను తినాలి..:** విటమిన్లు ఎ, డి, ఇ, కెలను పొందడం కోసం మనం భిన్న రకాల ఆహారాలను తినాల్సి ఉంటుంది. బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, చేపలు, పాలు, కోడిగుడ్లు, చికెన్, మటన్, రొయ్యలు, పాలకూర, గుమ్మడికాయలు, యాపిల్స్, క్యారెట్లు, చీజ్, టమాటాలు, వెన్న, నెయ్యి, పుట్ట గొడుగులు, మటన్ లివర్, మొలకలు, సోయా బీన్స్ వంటి ఆహారాలను తరచూ తీసుకుంటుంటే ఆయా విటమిన్లు అన్నింటినీ పొందవచ్చు. అయితే రోజూ ఉదయం శరీరానికి సూర్య రశ్మి తగిలేలా కనీసం 20 నిమిషాల పాటు ఎండలో ఉంటే మనకు కావల్సినంత విటమిన్ డి లభిస్తుంది. దీని వల్ల చర్మం కింది పొరల్లో ఉండే కొవ్వులో విటమిన్ డి తయారవుతుంది. ఇలా ఆయా విటమిన్లను తరచూ పొందడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు.


# స్వల్పంగా తగ్గిన బంగారం,వెండి ధరలు



న్యూఢిల్లీ, : అమెరికా కరెన్సీ డాలర్ బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. భారత్‌లో కూడా బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నా కూడా రేట్స్‌లో కోత పడింది. దేశంలో ఉదయం సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,120. నిన్నటి ధరతో పోలిస్తే రూ.463 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.650 మేర తగ్గి రూ.1,14,690కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది. సోమవారం నాటి ధరతో పోలిస్తే ప్రస్తుతం వెండి రేటు రూ. వెయ్యి మేర తగ్గి రూ.1,62,900కు చేరింది. డాలర్ బలపడటంతో బంగారానికి డిమాండ్ కాస్త తగ్గిందని నిపుణులు చెబుతున్నారు. డాలర్ సూచీ ప్రస్తుతం 100 మార్కుకు పైనే కదలాడుతోంది. గత ఆరు నెలల్లో ఇదే అత్యధికం. దీంతో ఇన్వెస్టర్లకు కమోడిటీ మార్కెట్‌పై ఆసక్తి తగ్గింది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఈసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం 70 శాతంగా ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే జరిగితే సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడికి మళ్లీ డిమాండ్ పెరిగి ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పార్కిన్సన్స్ వ్యాధికి అసలు కారణమిదే..

- ఆస్ట్రేలియా పరిశోధనలో కీలక విషయాల వెల్లడి
- మెదడులోని రక్తనాళాల్లో మార్పులే వ్యాధి తీవ్రతకు కారణం
- ప్రోటీన్ల కంటే రక్తనాళాల పాత్రే ఎక్కువని గుర్తింపు
- ఈ ఆవిష్కరణతో కొత్త చికిత్సలకు మార్గం సుగమం



పార్కిన్సన్స్ వ్యాధిపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను మార్చేసే కీలక ఆవిష్కరణను ఆస్ట్రేలియా పరిశోధకులు కనుగొన్నారు. ఈ వ్యాధి కారణంగా మెదడులోని రక్తనాళాల్లో తీవ్రమైన మార్పులు సంభవిస్తాయని, ఇదే వ్యాధి ముదరడానికి ప్రధాన కారణమని వారు తేల్చారు. ఈ పరిశోధన భవిష్యత్తులో పార్కిన్సన్స్‌కు కొత్త చికిత్సా మార్గాలను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటివరకు పార్కిన్సన్స్‌కు మెదడులో ఆల్ఫా-సిన్యూక్లిన్ అనే ప్రోటీన్ పేరుకుపోవడమే కారణమని భావించేవారు. అయితే, ఆస్ట్రేలియాలోని న్యూరోసైన్స్ రీసెర్చ్ ఆస్ట్రేలియా సంస్థ తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, ప్రోటీన్ల కంటే మెదడులోని రక్తనాళాల్లో చోటుచేసుకునే మార్పులే వ్యాధి తీవ్రతలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తేలింది. "సంప్రదాయకంగా పరిశోధకులు ప్రోటీన్లు, నరాల కణాల నష్టంపైనే దృష్టి పెట్టారు. కానీ, మేము మెదడులోని రక్తనాళాల వ్యవస్థపై దాని ప్రభావాన్ని చూపించగలిగాం" అని పరిశోధనలో కీలకపాత్ర పోషించిన డెర్యా డిక్ తెలిపారు. తమ అధ్యయనంలో మెదడులోని కొన్ని ప్రాంతాల్లో రక్తనాళాలు బలహీనపడటాన్ని, ముఖ్యంగా పనికిరాని రక్త కేశనాళికల అవశేషాలు (స్ట్రింగ్ వెస్సెల్స్) పెరగడాన్ని గుర్తించినట్లు డెర్యా వివరించారు. దీనివల్ల మెదడులో రక్త ప్రసరణ, బ్లడ్-బ్రెయిన్ బ్యారియర్ పనితీరులో కూడా మార్పులు వస్తున్నాయని కనుగొన్నారు.

# ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమిలేయర్ !

ఎస్సీలలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీ య పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్ధిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీ య లబ్ధి పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమిలే యర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూ ల్డ్ జాతులు, తెగలవారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరిన వారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమిలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమిలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్ధీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తలుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణిఅంటే క్రీమిలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించిన ట్లుగానే క్రిమిలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తు న్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరిం చడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు.

## మృతుని కుటుంబానికి రు. 50 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలి

జయశంకర్ భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికుల నిరసనకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లా డుతూ, పారిశుద్ధ్య కార్మికుడు బొల్లి రాజయ్య పని సమయంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని, పని ఒత్తిడి కారణమని కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు అత్యంత గంభీరమని పేర్కొ న్నారు. మృతుని కుటుంబానికి రు.50 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడంతో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ బాధ్యత తీసుకొని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేరనిచో పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతామని హెచ్చరించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్మికులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇందిరమ్మ/డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, అలాగే సేఫ్టీ కిట్లు, శానిటైజింగ్ సామగ్రి, యూనిఫామ్‌లు సకాలంలో అందించాలని, వేతనాలు పెండింగ్ కాకుండా విడుదల చేయాలని రవి పటేల్ డిమాండ్ చేశారు.



# తగ్గిన భూముల ధరలు...

## కొనేందుకు 'నో' చెబుతున్న రియల్టర్లు..



నిజామాబాద్,: కామారెడ్డి జిల్లాలో 'భూమ్' దందా ఒక్కసారిగా విలవిలా పడింది. ఏడాది క్రితం అత్యధిక ధరలతో అమ్ముడుపోయిన భూముల అమాంతంగా పడిపోవడంతో రియల్ వ్యాపారులు ఆర్థికంగా చతికిలబడ్డారు. మధ్యవర్తితంగా కొనుగోలు చేసిన భూములు అమ్ముడుపోకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం కోట్ల లోపలికిన భూముల ధర ప్రస్తుతం 40 శాతానికి తగ్గిపోవడంతో అనుకోవాలంటే అసలుకే నష్టం వస్తుందన్న ఆందోళన కలుగుతోంది.వ్యవసాయ భూములే కాకుండా ప్లాట్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టడంతో రియల్ వ్యాపారులు తమ దందాను మూసుకునే పరిస్థితి ఏర్పడింది. మరి కొందరు వ్యాపారులైతే వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జోరుగా సాగిన భూమ్ దందాతో ఆర్థికంగా బాగా స్థిరపడ్డ వ్యాపారులు తాజా పరిస్థితులతో కూడబెట్టుకున్న సొమ్మును వదులు కునే దుస్థితి ఏర్పడింది.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు అమాంతంగా ఆకాశానంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ధరలు తగ్గుముఖం పట్టడంతో భూములు ప్లాట్లు అమ్ముకునేవారు ముందుకు రాకపోవడంతో రియల్ వ్యాపారానికి బ్రేక్ పడింది.కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ ఎల్లారెడ్డి పిట్లం బీర్కూర్ మదనూర్ జుక్కల్ ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎకరం భూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుంది. ప్లాట్ల ధరలైతే గజానికి పదివేల నుండి 25 వేల రూపాయల వరకు ధర పలుకుతుంది. రోడ్ సైడ్ ప్లాట్ లకు ధర ఊహించే విధంగా పెంచేస్తున్నారు. పట్టణాలు మండల కేంద్రాలు ది నదినాభివృద్ధి చెందడంతో స్థలం ధరలు కూడా అడ్డగోలుగా పెరుగుతూ వస్తున్నాయి.ఆర్థికంగా పరిపుష్టి ఉంటే తప్ప వ్యవసాయ భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. మరికొన్ని చోట్ల గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం కనిపించడం లేదు. ఒక్కసారిగా భూముల ధరలు పడిపోవడంతో అక్కడి వాసులు జాగల నమ్ముకోవాలంటేనే వెనుకడుగు వేస్తున్నారు. పట్టణాల వైశాల్యం పెరుగుతుం డడం సమీప గ్రామాలను పట్టణంలో చేర్చడంతో జాగా ధర లక్షల నుండి కోట్లలోకి పెరిగి పోయింది. జిల్లాలో ఎల్లారెడ్డి బాన్సువాడ మున్సిపాలిటీగా మారడంతో భూముల ధరలపై ప్రభావం పడింది.ఫలితంగా భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. పదిమంది కలిసి రియల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేవారు. భూములను ప్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు నామమాత్రంగా అడ్వాన్సులు చెల్లించి అట్టి వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. వచ్చిన లాభాన్ని పదిమంది సమానంగా పంచుకునే పరిస్థితి ఉండేది. దీంతో రియల్ వ్యాపారం కొంతకాలం వరకు దండిగా నడిచింది. భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మిన్నకుండు పోవాల్సి వస్తుంది.రియల్ దందాకు అడ్డు కట్టబడడంతో వ్యాపారాన్ని మానుకొని పరిస్థితి నెలకొందని పలువురు రియల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల కొనుగోలు చేసిన భూములు ప్లాట్లు కూడా అమ్ముడుపోకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు తడిసీమొపై రియల్ వ్యాపారులు ముఖం చాటిసి పరిస్థితి కూడా నెలకొంది. మరికొందరైతే ఈ దందాలో ఇరుక్కుపోయి అరసత్వంగా వచ్చిన భూములు జాగాలను కూడా అమ్ముకొని అప్పులు కట్టే పరిస్థితి కూడా దాపరించింది.రియల్ వ్యాపారం కుదరవడంతో రిజిస్ట్రేషన్లు సైతం తగు ముఖం పట్టాయి. భూముల కొనుగోలు అమ్మకాలు లేకపోవడంతో రియల్ వ్యాపారులతో సందడిగా కనిపించే రిజిస్ట్రేషన్ ఆఫీసులు వేలవేల బోతున్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగే రోజుల్లో కార్యాలయాలు కిక్కిరిసి కనిపించేవి. రిజిస్ట్రేషన్‌ల కోసం క్రయవిక్రియ దారులు కార్యాలయాల ముందు పడిగాపులు కాచి స్థితి ఉండేది. ప్రస్తుతం భూము లు ధరల ప్రభావం పడడంతో సామాన్యులు కొనుగోలు చేసేందుకు జంకుతుండడంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు బిజీ తగ్గింది.జరుగుతున్న క్రయవిక్రయాలకు కొన్ని మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇంతకుముందు 50 కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవని, పది రిజిస్ట్రేషన్లు జరగాలంటేనే కష్టంగా ఉన్నట్లు వాపోతున్నారు. డాక్యుమెంటరీ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు తో కలిపి భారీగానే సొమ్ము సమకూరేది. అత్యధికంగా రెవిన్యూ అందించే శాఖ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వానికి, భారీగానే గండి పడుతుంది.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎక్సైజ్ ఎస్సై రాకేష్ కుమార్



కమాన్ పూర్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంథని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ ఏ రాకేష్ కుమార్ అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల మరియు గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన విద్యార్థులకు నిర్వహించారు. నేడు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు విద్యార్థులు యువకులు డ్రగ్స్ కు ఆకర్షితులయ్యే అవకాశం ఉందని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యసనం అనేది మన జీవితాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అటువంటి అలవాటులకు పోకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ముఖ్యంగా మన ఆరోగ్యాన్ని,మానసికంగా ఎన్నో అనర్థాలు వస్తాయని పేర్కొన్నారు. మద్యానికి దూరంగా ఉండాలని గంజాయి వంటి వాటి జోలికి పోకూడదని పేర్కొన్నారు. గంజాయి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని దీంతో జెల్ జీవితాలు గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారికి సుమారు 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ కే పావని మరియు కళాశాల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కొనలేం.. తినలేం



**కొండెక్కిన కూరగాయల ధరలు.. వంటింట్లో కుతకుత**
**మొంథా తుపాను, వర్షాలతో దెబ్బతిన్న పంటలు**
**తగ్గిన దిగుబడి.. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులే దిక్కు**
**కేజీ రూ.80 చేరిన ధరలు**

పటాన్‌చెరు/జహీరాబాద్, : కూరగాయల ధరలు కొండెక్కడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఏ కూరగాయ ధర చూసినా భగ్గుమంటున్నది. దీంతో కొన లేం.. తినలేం అన్నట్లుగా పరిస్థితి మారింది. కొద్దిరోజులుగా జిల్లాలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. నవంబర్‌లో సాధారణంగా కూరగాయల ధరలు తకువగా ఉంటా యి. కానీ, వరు స వర్షాలు, మొంథా తుపాన్‌తో భారీగా కూరగాయల పంటకు నష్టం జరిగింది. దిగుబడి సైతం బాగా తగ్గింది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడంతో ఖర్చులు పెరిగాయి.ఏ కూరగాయ చూసినా కిలో రూ.80-100 వరకు పలుకుతున్నది. పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. తుపాను ముందు టమాటా కేజీ రూ.20 నుంచి రూ.40 రూపాయలు ఉండేది. ఇప్పుడు రూ. 50 నుంచి 60 ధర పలుకుతున్నది. టమాటా లేనిదే ఏ వంట చేసుకోని పరిస్థితి. దీంతో తప్పనిసరిగా కిలో కొనేవారు అరకిలో కొని సరిపెట్టుకుంటు న్నారు. ఆకుకూరల ధరలు సైతం ఆకాశాన్ని అంటాయి. పటాన్‌చెరు లో, న్యాల్‌కల్, హద్నూర్ సంతల్లో టమాటా కిలోకు రూ.60 ఉండగా, బెండకాయ-రూ.80, పచ్చిమిర్చి-రూ. 100, బీరకాయ-రూ.80, అల్లంవెల్లి గడ్డ-రూ.120, క్యారెట్ రూ.100, బీట్‌రూట్ రూ.100, వంకాయ రూ.110, గోబీ రూ. 80 ధర పలుకుతున్నాయి. పాలకూర, గోంగూర, మెంతికూర వంటి ఆకుకూరలు సైతం కిలో రూ.40-50కి చేరాయి. మిగిలిన కూరగాయల ధరలు ఇంచుమించు రూ.40-80 మధ్య పలుకుతున్నాయి. పెరిగిన కూరగాయల ధరతో ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ బాధపడాల్సిన రోజులొచ్చాయని ప్రజలు వాపోతున్నారు. క్యారెట్,బీన్స్,క్యాప్సికం వంటి కొన్ని కూరగాయలు కేజీ రూ. 120, రూ.150లు కూడా దాటుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. పెరిగిన రేట్లతో రూ.500లు పెట్టినా మూడు రోజులకు సరిపోయే కూరగాయలు రావడం లేదు. సంగారెడ్డి జిల్లాలో తుపాను, వర్షాలతో కూరగాయల పంటలు దెబ్బతిని, దిగుబడి తగ్గింది. సాగు సైతం కొద్దిరోజులుగా తగ్గింది. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ నుంచి ప్రధాన పట్టణాలకు దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో రవాణా ఖర్చులు పెరగడంతో ధరలు పెరిగాయని కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు. కార్తిక మాసంలో నాన్‌వెజ్‌కు డిమాండ్ తగ్గి, కూరగాయల వినియోగం పెరగడంతో సైతం ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. కొంతకాలంగా కూరగాయల సాగుకు ప్రభుత్వ ప్రోత్సహించక పోవడంతో సాగు తగ్గింది. యాసంగి సీజన్ ప్రారంభమై నెలరోజులు అవుతున్నా, కూరగాయల సాగుకు ఉద్యానశాఖ నుంచి అవసరమైన ప్రోత్సాహం అందడం లేదని రైతులు చెబుతున్నారు. యాసంగి పంట చేతికి వస్తే మరో మూడు వారాల్లో కొంత వరకు ధరలు దిగివస్తాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# సిటీ బస్సులకు హైడ్రాలిక్ డోర్స్...



హైదరాబాద్,: బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలకు చెక్ పెట్టేందుకు టీజీఎస్‌ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్లో హైడ్రాలిక్ ఆటోమేటిక్ డోర్లు తెచ్చింది. బస్సు ఆగితేనే డోర్లు తెరుచుకుంటాయి, కదులుతుంటే ఆటోమేటిక్‌గా మూసుకుంటాయి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం ఈ వినూత్న మార్పులు చేశారు. ఈ కొత్త బస్సులు ప్రమాదాలను తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మారుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.హైలైట్:ఫుట్‌బోర్డు ప్రయాణాలు, ప్రమాదాలకు చెక్బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలు, కదులుతున్న బస్సుల నుంచి దిగడం వంటి ప్రమాదకర విన్యాసాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న మార్పులు చేపట్టింది. ప్రయాణికుల, ముఖ్యంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక హైడ్రాలిక్ ఆటోమెటిక్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. స్టేజీ వద్ద బస్సు పూర్తిగా ఆగినప్పుడు మాత్రమే ఈ డోర్లు తెరుచుకుంటాయి. బస్సు కదులుతున్నప్పుడు లేదా వేగంగా ఉ న్నప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా మూసుకుని లాక్ అవుతాయి. దీనివల్ల ప్రయాణికులు పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కడం, కదులుతున్న బస్సు నుంచి దిగిపోవడం లేదా ఫుట్‌బోర్డుపై వేలాడటం కుదరదు. ఈ వ్యవస్థ విమానాశ్రయ బస్సులు (ఏసీ ఇంద్ర), హైఎండ్ డీలక్స్ బస్సుల్లో ఉండే సాంకేతికత తరహాలో పనిచేస్తుంది.
యినగరంలో జరిగిన ప్రమాదాలపై ఆర్టీసీ అధికారులు లోతుగా అధ్యయనం చేశారు. ఎక్కువ ప్రమాదాలు ఫుట్‌బోర్డు ప్రయాణాల వల్లే జరుగుతున్నాయని గుర్తించిన అధికారులు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న మార్గాలపై దృష్టి సారించారు. ప్రయోగాత్మకంగా హయత్‌నగర్-2 డిపో పరిధిలో 45 'గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్' ఎలక్ట్రిక్ బస్సులను సిద్ధం చేశారు. ప్రస్తుతం 10 బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయి. ముఖ్యంగా విద్యార్థులు అధికంగా ప్రయాణించే హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మార్గాల్లో ఈ హైడ్రాలిక్ డోర్ వ్యవస్థ ఉన్న బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. హకీంపేట కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లు రాగానే.. మిగిలిన 35 బస్సులు కూడా త్వరలో తిరగనున్నాయి. డిసెంబరు నాటికి మరిన్ని ఈ-బస్సులు ఈ మార్గాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఒక్కొక్కటి సుమారు 60 మంది ప్రయాణికులు సౌకర్యవంతంగా కూర్చుని లేదా నిలబడి ప్రయాణించేలా రూపొందించబడ్డాయి. వీటి ద్వారా ఆక్యుపెన్సీ పెరుగుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్ ? సికింద్రాబాద్, సికింద్రాబాద్ ? దిల్‌సుఖ్‌నగర్, సికింద్రాబాద్ ? ఉప్పల్, కోఠి ? రామంతాపూర్, మెహిదీపట్నం ? ఆరాంఘర్, ఎల్బీనగర్ ? ఇబ్రహీంపట్నం, ఉప్పల్ ? ఘట్‌కేసర్ మార్గాల్లో విద్యార్థులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. కాబట్టి ఇక్కడ ఈ కొత్త బస్సులను అత్యధిక సంఖ్యలో ప్రవేశపెట్టడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చునని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త భద్రతా చర్యల వల్ల ఫుట్‌బోర్డు ప్రమాదాలు తగ్గుతాయని.. ప్రయాణం సురక్షితంగా మారుతుందని ఆర్టీసీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదా



విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం మరోసారి తెరపైకి వస్తోంది. ఎన్ని వేల కోట్లు తెచ్చి పోసినా లాభాలు రాకుండా తెల్లఏనుగులా మారితే ఎంత కాలం అని భరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా వ్యాఖ్యానించడం చర్చనీయాంశమవుతోంది. సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ముగింపు సమయంలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, ప్లాంట్‌ను 'వైట్ ఎలిఫెంట్' అని, ఉద్యోగులు 'ఇంట్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారు' అని విమర్శించారు. "ప్రభుత్వం ఎప్పటికీ డబ్బు ఇస్తుందా? ఉద్యోగులు కష్టపడి పని చేసి లాభాలు తెచ్చి, ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేయాలి" అని అన్నారు. ఈ మాటలు ప్రైవేటీకరణకు ముందస్తు సంకేతమా అనే చర్చకు కారణమయ్యాయి.వైజాగ్ స్టీల్ ప్లాంట్ గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల్లో మునిగిపోయింది. 2024లో రూ.4,000 కోట్లు నష్టం వచ్చింది. కేంద్రం ఫిబ్రవరి 2025లో రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ప్రైవేటీకరణ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి ఆపేసింది. కేంద్రం రఇచ్?చన ప్యాకేజీతో ప్లాంట్ బతికిందని ఇక ప్రైవేటీకరణ లే లేనట్లేనన్నారు. కానీ ఆ తర్వాత కూడా స్టీల్ ప్లాంట్ పరిస్థితి మెరుగుపడలేదు. ఉద్యోగులు పని చేయడం లేదన్న నివేదికలు ఉండటంతోనే చంద్రబాబు ఇలా వ్యాఖ్యానించారని చెబుతున్నారు. ఆ అనుమానాలను నిజం చేస్తూ.. ఉత్పత్తి ఆధారితంగా జీతాలు చెల్లిస్తామన్న ఉత్తర్వులు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జారీ చేసింది. నవంబర్ జీతాలు ప్రొడక్షన్ టార్గెట్‌లకు లింక్ చేశారు. ఇది ఉద్యోగుల్లో భయాన్ని మరింత పెంచింది.చంద్రబాబు ప్లాంట్‌ను ప్రొఫెషనల్‌గా నడపాలని కోరుతున్నారు. ఉద్యోగులు కష్టపడాలని చెప్పడం మేనేజ్‌మెంట్ సంస్కరణలకు సంకేతం అనుకోవచ్చు. కేంద్ర ప్యాకేజీతో ప్రైవేటీకరణ ఆగిపోయింది కానీ.. ఎలా ఎప్పటికీ గాడిన పడకుండా.. నష్టాలు వస్తూంటే..ఎప్పటికప్పుడు నిధఉలు తెచ్చి పూడుస్తారని అర్థం కాదని చంద్రబాబు నేరుగా చెబుతున్నారు. ప్రైవేటు కంపెనీలు పెద్ద ఎత్తున లాభాలు సంపాదిస్తూంటే అన్ని వనరులు ఉ ండి కూడా ఎందుకు స్టీల్ ప్లాంట్ కు లాభాలు రావడం లేదని చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు.

# విరుచుకుపడుతున్న వివక్ష భూతం..!



సోదరభావం, సమానత్వం దిశగా, అభివృద్ధి పథంలో దేశ ప్రజలు అడుగులు వేయాలని సాధించుకున్న స్వాతంత్ర్య స్ఫూర్తి మసకబారే ధోరణి ఈమధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. చిన్న పల్లె నుంచి దేశ రాజధాని వరకూ కుల, మత వివక్ష భూతం విరుచుకు పడుతోంది. ఇది ఆందోళనకరం. ఇటీవల హర్యానాలో ఐపిఎస్ కేడర్ వ్యక్తి కులం పేరుతో ఉన్నతాధికారులు పెట్టే అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. అతని భార్య ఓ ఐఎఎస్ అధికారి. ఆ సమయంలో ఆమె ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యమంత్రితో పాటు విదేశీ పర్యటనలో ఉన్నారు. తిరిగి వచ్చిన ఆమె భర్త మరణానికి కారణమైన అధికారుల పేర్లు సైతం వెల్లడించారు. మరణించిన అధికారి సూసైడ్ నోట్‌లో కూడా వారి పేర్లు ఉన్నాయి. అయినా వాళ్లమీద ఏవిధమైన చర్యలూ తీసుకోలేదని ఆమెవాపోయారు. ఒక ఉన్నతాధికారి కుటుంబమే కుల వివక్షకి ఇంతలా తల్లడిల్లుతుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? 'బ్రాహ్మణులని పూజిస్తాం..' అనిపించారు.అక్టోబరు నెల ప్రారంభంలో మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ఘటన ప్రజాస్వామ్యాన్ని, నాగరిక సమాజాన్ని పరిహాసం చేసేదిగా ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన సమాచారం ప్రకారం.. 'ఒబిసి వర్గానికి చెందిన ఓ యువకుడు, ఉన్నతవర్గానికి చెందిన యువకుడి కాళ్లు కడిగి, నెత్తిన జల్లుకున్నాడు. ఆతరువాత 'బ్రాహ్మణులని అవమానించినందుకు నేను క్షమాపణలు చెబుతున్నా. ఇంకెప్పుడూ ఈ తప్పు జరగదు. ఇకమీద మేమంతా బ్రాహ్మణులని ఈవిధంగానే పూజిస్తాం' అన్నది ఆ వీడియో సారాంశం. ఎంత దిక్కుమాలిన చర్య ఇది! కులం పేరుతో సాటి మనిషిని ఇంతలా అవమానించడం దేనికి సంకేతం?వేరే కులం వారిని ఇష్టపడినందుకు, పెళ్లిచేసుకున్నందుకు కన్నవారే హంతకులుగా మారిపో తున్న ఘటనలు ఎన్నో చూస్తున్నాం. అయితే పై ఘటనలు వీటికి పూర్తిగా భిన్నమైనవి. సమాజంలో వెనుకబడిన వర్గాల వారిని సాటి మనుషులుగా కూడా గుర్తించని భావజాలానికి నిదర్శనం అవి. సదరు వ్యక్తులు ఉన్నత హోదాలో ఉన్నాసరే ఆ సంకుచిత్వం ఏదోవిధంగా బయటపడుతూనే ఉంటోంది. సిజెఐపై దాడి అటువంటిదే. 'దేవుడే నన్ను ఈ పని చేయమన్నా'డు.. అని ప్రకటించారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటనలో న్యాయవాది రాకేష్ కిషోర్, సిజెఐ గవారుపై బూటు విసిరే ప్రయత్నం చేస్తూ 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే భారతదేశం సహించదు' అన్నారు. ఇంకా 'దేవుడే నన్ను ఈ పని చేయమన్నాడ'ని ప్రకటించారు.

# మిలినీయం సిటీగా గుర్గావ్



న్యూఢిల్లీ,: భారత్ లో మిలీనియం సిటీగా గుర్గాం మారుతోంది. కార్పొరేట్ క్యాపిటల్‌గా మారింది. సైబర్ సిటీ, ఉద్యోగ్ విహార్‌లో 500+ ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ఎమ ఫర్మ్‌లు, స్టార్టప్‌లు ఫ్లిప్‌కార్ట్, పేటీఎం వంటివి ఉన్నాయి. 2025లో ఉద్యోగాలు 20% పెరిగాయి. ఎకానమిక్ బూస్ట్. హౌసింగ్ బూస్ట్ ను పెంచింది. అందుకే గుర్గాం భారతదేశంలో బిలియనీర్లకు ప్రధాన హాట్‌స్పాట్‌గా మారింది. ఇక్కడి లగ్జరీ రియల్ ఎస్టేట్ బూమ్, ఎ-స్టార్టప్ హబ్ స్థితి, ఢిల్లీకి సమీపత వల్ల హై-నెట్‌వర్త్ ఇండివిజువల్స్, బిలియనీర్లు ఇక్కడే స్థిరపడుతున్నారు.గోల్ఫ్ కోర్స్ రోడ్, ఆఒఈ కామెలియాస్, సెక్టార్ 44, ఆఒఈ సైబర్ సిటీ వంటి ప్రాంతాలు 'ఉత్తర భారతదేశం బిలియనీర్ల రో'గా పేరుపొందాయి ? ముంబై అల్టామౌంట్ రోడ్ లేదా న్యూయార్క్ బిలియనీర్ల రోతో పోల్చుతున్నారు. ఉమా మ్యాపింగ్, రియల్-టైమ్ వాటర్ మానిటరింగ్ వంటి టెక్ ఇనిషియేటివ్‌లు సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌ను ప్రోత్సహిస్తున్నాయి. ద్వార్కా ఎక్స్‌ప్రెస్‌వే పూర్తి, రాపిడ్ మెట్రో విస్తరణలు, ఢిల్లీ-జైపూర్ హైవేలు ట్రాఫిక్‌ను 30% తగ్గించాయి. సెక్టార్ 90 వంటి ఏరియాలు, సస్టైనబుల్ డిజైన్‌తో గ్రీన్ స్పేసెన్, సైక్లింగ్ ట్రాక్‌లు మారుతున్నాయి.గురుగ్రామ్, వేగవంతమైన అర్బనైజేషన్‌తో భవిష్యత్ రియల్ ఎస్టేట్ హబ్‌గా మారుతోంది. దానికి తగ్గ మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. ఢిల్లీ నుంచి అతి దగ్గర కావడంతో.. ఎక్కడ మంది అక్కడ స్థిరపడేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. రాబోయే రోజుల్లో ముంబైతో పోటీ పడే అవకాశం ఉంది.

# కరాటేలో కంఫర్ట్ విద్యార్థుల ప్రతిభ




కమాన్ పూర్: కమానపూర్ మండల కేంద్రానికి చెందిన కంఫర్ట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి కరాటే పాటిల్లో అద్వితీయ ప్రతిభకనబర్చారు. ఈ పోటీల్లో 16 మంది విద్యార్థులు పాల్గొనగ 16 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు. వీరిలో ఎం. సాద్విక (5వతరగతి) గోల్డ్మెడల్, ఎన్. శివమనిష్ (5వ),అదిబా తబస్సుమ్ (4వ) , బి.శివ మనీష్ (5వ), ఎస్. హర్షిత్ (6వ) సిల్వర్ మెడల్, ఎ.శివకుమారస్వామి) , కె. అనుదీప్ (6వ), ఇంకామహీన్ (5వ) , కె. రోహిత్ (6వ) , యు ఆశ్రితృద్ర (3వ ) , జి. రితిక (శ్రీ (2వ) , బి అశ్విత్ (6వ) బ్రాంజ్ మెడల్, ఎ.శ్రీకాంత్ (5వ) , బి. నిత్యశ్రీ (5వ) , టి. అద్విత్ (5వ) , టి. శివన్షిత (3వ) పతకాలను సాధించిన వారికి ప్రముఖ కరాటే గ్రాండ్ మాస్టర్ కర్ర వెంకటేష్ మరియు టోర్ని చైర్మెన్ బండారి సంతోష్ గార్లు అందజేశారు, విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్నకొండ వినయ్ కుమార్, సౌమ్య గార్లు అభినందనలు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇక తెలంగాణలో ఒడిశా ఫార్ములా!

హైదరాబాద్, : బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ దక్షిణాదిలో ఉన్న తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెంచనుంది. దక్షిణాది రాష్ట్రాల్లో బలహీనంగా ఉండటంతో బీజేపీ తెలంగాణను తమ విజయానికి గేట్ వే గా మార్చుకోవాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. అందుకోసమే ఇకపై కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రానున్న కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కూడా మంజూరయ్యే అవకాశాలున్నా యని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పడం విశేషం. అంటే ఇక దక్షిణాదిలో కర్ణాటక తర్వాత తెలంగాణను తమ అడ్డాగా చేసుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. మరో మూడేళ్ల సమయం ఎన్నికలకు ఉ ండటంతో ఇక నాయకుల పర్యటనలతో తెలంగాణను హోరెత్తించనున్నారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది స్థానాలు రావడంతో ఇక్కడ అధికారంలోకి రావడానికి ఎక్కువ అవకాశాలున్నాయని పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఎప్పటి నుంచో తెలంగాణపై బీజేపీ నాయకత్వం నజర్ పెట్టినా మొన్నటి ఎన్నికల్లో కొంత సానుకూల వాతావరణం కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ అత్యధిక అసెంబ్లీ స్థానాలను గతంలో ఎన్నడూ లేని విధంగా కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఒడిశా ఫార్ములాను బీజేపీ ప్రయోగించే అవకాశాలు లేకపోలేదు. ఒడిశాలోనూ తొలుత అక్కడ కాంగ్రెస్ ను బలహీనపర్చింది. తర్వాత నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ను ఓడించి ఒడిశా రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఆ ఫార్ములా రివర్స్ లో చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే రెండుసార్లు అధికారాన్ని పొందిన ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ను తొలుత బలహీనం చేసిన తర్వాత ఇప్పుడు అధికారంలో ఉన్న జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి అధికారాన్ని వేరు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. దేశంలో కర్ణాటక, తెలంగాణ వంటి పెద్ద రాష్ట్రాలే కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని రకాల వ్యూహాలను సిద్ధం చేస్తుంది. ఒంటరిగానే తెలంగాణలో ఒంటిచేత్తో అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించిందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# యూఎస్‌లో లక్షకు పైగా వీసాల రద్దు!




నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో 2025లో అమెరికా లక్షకు పైగా వీసాలను రద్దు చేసింది. వాటిలో సుమారు 8,000మంది విద్యార్థుల వీసాలు ఉన్నాయి. "అమెరికాను సురక్షితంగా ఉంచే చర్యల్లో భాగంగా మేము ఈ నేరస్తులను బహిష్కరిస్తూనే ఉంటాము" అని విదేశాంగ శాఖ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. "విదేశాంగశాఖ ఇప్పుడు లక్ష వీసాలను రద్దు చేసింది.

వాటిలో సుమారు 8,000 విద్యార్థి వీసాలు మరియు నేరపూరిత కార్యకలాపాలకు సంబంధించి అమెరికా చట్ట అమలు సంస్థల విచారణను ఎదుర్కొంటున్న వ్యక్తులకు చెందిన 2,500 ప్రత్యేక వీసాలు కూడా ఉన్నాయి" అని పేర్కొంది.ఏడాది కంటే తక్కువ సమయంలో ట్రంప్ యంత్రాంగం లక్ష వీసాలను రద్దు చేసిందని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ డిప్యూటీ స్పోక్‌పర్సన్ టామీ పిగోట్ పేర్కొన్నారు. దాడి, దొంగతనం మరియు మద్యం సేవించి వాహనం నడపడం వంటి నేరాలకు పాల్పడిన వారు లేదా దోషులుగా తేలిన వేలాది మంది విదేశీ పౌరుల వీసాలు కూడా ఇందులో ఉన్నాయని ఆయన తెలిపారు.

# సీబీఐ దర్యాప్తునకు హాజరైన విజయ్!



చెన్నై : కరూర్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనలో సీబీఐ దర్యాప్తునకు టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ హాజరయ్యారు.

గతేడాది సెప్టెంబరు 27న వేలుసామిపురంలో నిర్వహించిన విజయ్ ప్రచారసభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే.


ఇప్పటికే టీవీకే నేతలను విచారించిన నేపథ్యంలో ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ సోమవారం హాజరుకావాలంటూ సీబీఐ నోటీసులు పంపింది. ఆ మేరకు సోమవారం ఉదయం చెన్నై నుంచి విమానంలో దిల్లీ బయలుదేరి వెళ్లారు. నేరుగా సీబీఐ కార్యాలయంలో హాజరయ్యారు. ఘటన జరిగిన రోజు ప్రచారానికి ఆలస్యంగా వెళ్లడానికి కారణమేంటి? రద్దీని క్రమబద్ధీకరించడానికి పోలీసులు లాఠీఛార్జీ జరపడం గురించి తెలుసా? అకస్మాత్తుగా తొక్కిసలాట ఎందుకు చోటుచేసుకుంది? తదితర ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.

# స్కూల్‌కు వచ్చి పిల్లల కిడ్నాప్...!

కర్ణాటకలోని ధారవాడలో స్కూల్ పిల్లల కిడ్నాప్‌నకు యత్నించిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన దుండగుడు పిల్లల్ని అపహరించుకుపోవడం (ఐతిటనిజీజూ) చర్చనీయాంశమైంది. అయితే, అనుకోనివిధంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ పిల్లలు కిడ్నాపర్ బారినుంచి బయటపడ్డారు. అసలేం జరిగిందంటే..ధారవాడలోని కమలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడోతరగతి చదువుతున్న ఎనిమిదేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు మధ్యాహ్నభోజనం తర్వాత తిరిగి క్లాస్‌రూమ్‌లోకి రాలేదు. స్కూల్ యాజమాన్యం, సిబ్బంది ఎంత వెతికినా కనిపించకపోవడంతో వారి తల్లిదండ్రులను ఆరా తీశారు. పిల్లలు వారి ఇళ్లకు కూడా వెళ్లలేదని తెలియడంతో స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను చూశారు. దీంతో వారు కిడ్నాప్‌నకు గురైనట్లు తెలిసింది.లంచ్ బ్రేక్ సమయంలో ఓ వ్యక్తి స్కూల్ ప్రాంగణంలోకి వచ్చి పిల్లలతో మాట్లాడినట్లుగా సీసీటీవీలో రికార్డ్ అయ్యింది. ఆ తర్వాత పిల్లలిద్దరినీ బైక్‌పై ఎక్కించుకొని ఆ వ్యక్తి అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయాడు. దీంతో స్కూల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారమిచ్చింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పిల్లల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు.అదే సమయంలో పిల్లలను తీసుకెళ్తుండగా ఉత్తర కన్నడ జిల్లాలోని దండేలీ ప్రాంతంలో దుండగుడు నడుపుతున్న బైక్‌కు ప్రమాదం జరిగింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఆరాతీయగా అతడు పొంతన లేని సమాధానాలు చెప్పాడు. దీంతో పిల్లలను కిడ్నాప్ చేసినట్లు గుర్తించిన పోలీసులు.. ధారవాడ పోలీసులకు సమాచారమిచ్చారు. వారు అక్కడికి చేరుకుని పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని కరీమ్ మేస్త్రీగా గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసి ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కిడ్నాప్ వెనక పిల్లల అక్రమ రవాణా ముఠా ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల్లో ఒకరికి నిందితుడు తెలుసని, జాతర చూపిస్తానని ఆశ పెట్టి అతనివెంట తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

# అస్థిరతను అధిగమించేలా బంధాల బలోపేతంగాంధీ బోధనలు ఇప్పుడింకా అవసరం!

మోదీతో భేటీలో జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్
అహ్మదాబాద్‌లో గాలిపటాన్ని ఎగరేస్తున్న ఫ్రెడ్రిక్, మోదీ



అహ్మదాబాద్: ప్రపంచవ్యాప్త అస్థిర పరిస్థితుల్లో సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు పరస్పరం సహకరించుకోవాలని భారత్, జర్మనీ ప్రతిపాదించుకున్నాయి. ఆ మేరకు బంధాలు బలోపేతం చేసుకోవాలని జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు. మహాత్మాగాంధీ బోధనలు ఇప్పుడింకా అవసరమని ఫ్రెడ్రిక్ పేర్కొన్నారు. భారత్‌లో రెండ్రోజుల పర్యటన కోసం సోమవారం వచ్చిన ఆయన అహ్మదాబాద్‌లో మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరువురు కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. పతంగుల పండుగలో పాల్గొన్నారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, విలువైన ఖనిజాలు, సెమీ కండక్టర్లు, శాస్త్ర-సాంకేతిక రంగాలు, విద్య, నైపుణ్యం, పరిశోధన రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవాలని రెండు దేశాలూ నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు ఇరువురు నేతల సమక్షంలో 19 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. రక్షణరంగ పరిశ్రమలు, ఉన్నత విద్యారంగంలోనూ సహకారానికి మార్గసూచీ రూపొందించుకోనున్నాయి. టెలికాం రంగంపై విడిగా ఒక ఒప్పందం కుదిరింది. మొత్తం వాణిజ్యరంగ విస్తరణకు భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా కొలిక్కి తీసుకురావాలని నేతలిద్దరూ ప్రతిపాదించారు. భారత్‌లో ఉన్న వ్యాపార పరిమాణం, జర్మనీ నవకల్పనలు చేతులు కలిపితే రెండు దేశాలకే కాకుండా ప్రపంచానికంతటికీ సుస్థిర పరిష్కారాలు చూపించవచ్చని మోదీ చెప్పారు. భారత్-జర్మనీ సీఈవోల వేదిక సమావేశంలోనూ ఆయన ప్రసంగించారు.

జర్మనీ మీదుగా వెళ్లే భారతీయులకు వీసా-రహిత ట్రాన్సిట్ అవకాశాన్ని కల్పిస్తామని ఫ్రెడ్రిక్ ప్రకటించారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న అంతర్జాతీయ గాలిపటాల పండగలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ఎఫ్‌టీఏ పూర్తయితే కొత్త శిఖరాలకు సంబంధాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) పూర్తయితే భారత్-జర్మనీ, భారత్-ఈయూ సంబంధాలు కొత్త శిఖరాలకు చేరుకుంటాయని ఫ్రెడ్రిక్ పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చల అనంతరం మోదీ, ఆయన సంయుక్తంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మా ప్రభుత్వ హయాంలో వ్యాపారానికి, వ్యాపార సహకారానికి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. భారత్‌లో వ్యాపార అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారానికి మన రెండు దేశాలకు అనేక అవకాశాలున్నాయి' అని ఫ్రెడ్రిక్ చెప్పారు. భారత్ నుంచి నైపుణ్య కార్మికులు, నర్సుల అవసరం తమ దేశానికి ఎక్కువగా ఉంటోందన్నారు. నేతలిద్దరూ సబర్మతి నదీ తీరానికి చేరుకున్నారు. భారత్-జర్మనీ సీఈవోల ఫోరం సమావేశంలో మోదీ ప్రసంగించారు.పదపదవే వయ్యారి గాలిపటమా..! అంతర్జాతీయ పతంగుల పండుగ-2026ని మోదీ ప్రారంభించగా ఇద్దరు అగ్రనేతలు కలిసి గాలిపటాలను వీక్షించారు. వాటిని ఎలా తయారుచేస్తారో మహిళా కళాకారుల్ని అడిగి తెలుసుకున్నారు. పైకప్పులేని వాహనంలో మైదానంలో విహరించారు. స్వయంగా గాలిపటాలు ఎగరవేసి ఆనందించారు. గాలిపటాలు ఎగురవేయడంలో ప్రావీణ్యం ఉన్న 135 మంది ప్రతినిధులు 50 దేశాల నుంచి వచ్చి దీనిలో పాల్గొన్నారు. మరో వెయ్యి మందివరకు ఔత్సాహికులు పాలుపంచుకుంటున్నారు. ఈ నెల 14 వరకు ఇది కొనసాగనుంది. ఐదు లక్షలమంది పర్యాటకులు వీటిని వీక్షించడానికి వస్తారని అంచనా.

# బంగ్లాదేశ్‌లో ఆగని మైనార్టీల హత్యలు!



హైదరాబాద్ : బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువుల హత్యలు ఆగడం లేదు. సోమీర్ కుమార్ అనే ఆటో డ్రైవర్ పై దాడి మూక దాడి జరిగింది. దాస్‌ను కొట్టి, ఆపై కత్తితో పొడిచి చంపారు.ఆ తర్వాత మృతుని ఈ-ఆటో రిక్షాతో దుండగులు పారిపోయారు. ఇది ముందస్తు పథకం ప్రకారం జరిగిన హత్య అని పోలీసులు చెబుతున్నారు. పోలీసులు నిందితుల్ని గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించారు. మండలి, దేశవ్యాప్తంగా మైనారిటీ వర్గాలపై పెరుగుతున్న దాడులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్న తరుణంలో మైనారిటీలపై హింసాత్మక దాడులు ఎక్కువయ్యాయి.బంగ్లా తాత్కాలిక దేశాధినేత మహ్మద్ యూనస్ ఈ మారుణకాండను అడ్డుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లోని తీవ్రవాదులు మైనారిటీలపై, వారి ఇళ్ళు, సంస్థలు, వ్యాపార సంస్థలపై ఆందోళనకరమైన దాడులను మేము చూస్తూనే ఉన్నాము. ఇటువంటి మత సంఘటనలను త్వరగా మరియు దృఢంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఓఇం) ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు.

# ఇజ్రాయెల్ ప్రధానిపై ఢిల్లీ పేలుడు ఘటన ఎఫెక్ట్‌మూడోసారి ఆ కీలక పర్యటన రద్దు



ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన మరోసారి వాయిదా పడింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కోసం ఈ ఏడాది చివర్లో షెడ్యూల్ చేసిన ఈ పర్యటన.. రెండు వారాల క్రితం న్యూఢిల్లీలో జరిగిన భయంకరమైన ఆత్మాహుతి దాడి నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనల కారణంగా రద్దు అయింది. అయితే ఈ పర్యటన రద్దు కావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనే రెండు సార్లు పలు కారణాల వల్ల నెతన్యాహు భారత పర్యటన రద్దయింది. భారత దేశానికి రావాలన్న నెతన్యాహు ప్రణాళిక ఈ ఏడాది రద్దు కావడం ఇది మూడోసారి. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ మీడియా సంస్థ ఓ నివేదిక విడుదల చేసింది. భద్రతా పరిస్థితులపై తాజా అంచనాల తర్వాత నెతన్యాహు వచ్చే ఏడాది కొత్త తేదీని ఖరారు చేసుకునే అవకాశం ఉందని ఆ నివేదిక పేర్కొంది. నెతన్యాహు 2018 జనవరిలో భారత్‌లో పర్యటించారు. గత కొంతకాలంగా ఇరు దేశాల ప్రధానులైన మోదీ, నెతన్యాహు మధ్య బలమైన వ్యక్తిగత సాన్నిహిత్యం ఏర్పడింది. 2017లో మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా నిలిచారు. ఈ సన్నిహిత సంబంధాల గురించి భారత, ఇజ్రాయెల్ పత్రికల్లో తరచుగా చర్చ జరుగుతుంటుంది.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సినిమా..


## 'కిల్' రాఘవ.. నాని ది ప్యారడైజ్‌పై సూపర్ హైప్






టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ చిత్రంలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఇటీవలే విడుదల చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్‌దిటౌన్‌గా నిలుస్తోంది. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కిల్ యాక్టర్ రాఘవ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ది ప్యారడైజ్‌లో భాగం కావడం పట్ల ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నాడు రాఘవ. శ్రీకాంత్ ఓదెల రాఘవతో స్క్రిప్ట్ డిస్కషన్స్‌లో పాల్గొన్నాడని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈసందర్భంగా శ్రీకాంత్ ఓదెల-రాఘవ కలిసి దిగిన ఫొటో ఒకటినెట్టింట ట్రెండింగ్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం త్వరలోనే రాఘవ పోర్షన్‌కు సంబంధించిన సన్నివేశాలను షూటేయబోతున్నారట. ది ప్యారడైజ్ పాన్ ఇండియా సినిమా కాదని.. పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ అని అంటున్నాడు రాఘవ. ఈ చిత్రాన్ని 2026 మార్చి26న ప్రధాన భారతీయ భాషలతోపాటు ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారు మేకర్స్.


## మరోసారి హాట్ టాపిక్‌గా మహేష్ బాబు-రాజమౌళి మూవీ







సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా, భారత దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ "గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచర్ ఫిల్మ్" ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటికీ, అధికారిక అప్డేట్స్ ఏవీ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశగానే ఉన్నారు. అయితే ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ క్రేజీ లీక్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మహేష్ – రాజమౌళి సినిమా టైటిల్‌గా 'వారణాసి' అనే పేరును పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. ఇండియన్ మైథాలజీ, యాత్రల నేపథ్యంలో నిర్మించబోతున్న ఈ సినిమాపేరుగా ఈ టైటిల్ ఒక మంచి ఎంపికగా చర్చకు వస్తోంది. వారణాసి అనే నగరం భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. అంతర్జాతీయంగా కూడా ఆధ్యాత్మికతకు చిహ్నంగా గుర్తింపు పొందిన ఈ నగరం పేరు టైటిల్‌గా ఉండటం సినిమాకు ప్రత్యేకమైన పాన్ వరల్డ్ కనెక్షన్‌ని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఇక హాలీవుడ్ లెజెండరీ దర్శకుడు జేమ్స్ కామెరూన్ నవంబర్‌లో భారత్‌కు రానున్నారు. "అవతార్: ద ఫైర్ అండ్ యాష్" ప్రమోషన్‌లో భాగంగా భారత పర్యటనకు వస్తున్న కామెరూన్ చేతుల మీదుగా మహేష్ – రాజమౌళి మూవీ టైటిల్‌ను రివీల్ చేయించాలని జక్కన్న ప్రణాళిక వేస్తున్నట్లు సమాచారం. ఇలా చేయడం వల్ల ఈ సినిమా హైప్ మరింత పెరగనుంది. ఈ గ్రాండ్ మూవీలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటించనుండగా, పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న ఆర్. మాధవన్, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కథను బట్టి ప్రపంచవ్యాప్తంగా షూటింగ్ జరిపేందుకు ప్రణాళికలు వేస్తున్న జక్కన్న, ఈ సినిమాను ఓ విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌గా మలచనున్నారు. దుర్గ ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ ఈ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందించనుండగా, టెక్నికల్ టీమ్ అంతా ఇంటర్నేషనల్ లెవెల్‌లో ఉండనుంది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి తెరకెక్కించనున్న ఈ చిత్రం ప్రపంచ సినిమా స్థాయిలో పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందనే అంచనాలు ఇప్పటికే ఏర్పడ్డాయి.

## వారణాసిలో మ్యూజిక్ అదుర్స్




ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నే షనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతా న్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసేపని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడి గాకూడా ఉండదు. నాకుఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందర గోళంలేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోం ది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం. 1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ','బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి.

## కమిటీ కుర్రోళ్లు కాంబో మళ్లీ రిపీట్..



గత ఏడాది చిన్న సినిమాగా విడుదలై అంచనాలు మించి భారీ విజయాన్ని సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా కాంబో మళ్లీ రిపీట్ కానుందన్న వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రేక్షకులతో బాగా కనెక్ట్ అయ్యేలా తెరకెక్కిన ఆ చిత్రానికి దర్శకత్వం వహించిన యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ యదు వంశీ , నిర్మాత నిహారిక కొణిదెల మళ్లీ కలిసి కొత్త ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుపుతున్నారని సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఈ కొత్త సినిమా 2026 లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశంఉంది. పింక్‌ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కనుంది. 'కమిటీ కుర్రోళ్లు' విజయం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సినిమాతో 11మంది హీరోలు, 4గురు హీరోయిన్‌లు తెలుగు తెరకు పరిచయం అయ్యారు. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.18.5 కోట్లు థియేట్రికల్ వసూళ్లు, రూ.6 కోట్లు నాన్ థియేట్రికల్ బిజినెస్ సాధించిమొత్తం రూ.24.5కోట్లు రాబట్టి సెన్సే షన్ సృష్టించింది. అవార్డుల రేసులో కూడా 'కమిటీ కుర్రోళ్లు' దుమ్ము రేపింది. సైమా 2025లో ఈ చిత్రం ఘన విజయం సాధించింది.

బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెల, బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా సందీప్ సరోజ్ అవార్డ్ అందుకున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటిం చిన గద్దర్ అవార్డుల్లో కూడా రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను దక్కించుకుంది. జాతీయ సమైక్యత,
మత సామరస్యం, అణగారిన వర్గాల అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు ఉత్తమ డెబ్యూ డైరెక్టర్ అవార్డు యదు వంశీ దక్కించుకున్నాడు. ఇక ప్రస్తుతం పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం. 2 గా మరో ప్రాజెక్ట్ ఇటీవలే ప్రారంభమైంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు.


## మా నిలయం.. ఓ గ్రంథాలయం



చాలామంది రిటైర్ అయ్యాక విశ్రాంతిని కోరుకుంటారు. కానీ, రిటైర్డ్‌లైఫ్‌ను సమాజానికి అంకితం చేశారు ఈ దంపతులు. ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతున్న గ్రామీణ యువత కోసం తమ నివాసాన్నే గ్రంథాలయంగా మార్చారు. నిరుద్యోగులకు బతుకుబాట చూపుతున్నారు. వారే ఖమ్మం పట్టణానికి చెందిన చావా దుర్గాభవాని, పారుపల్లి అజయ్‌కుమార్ దంపతులు. రూ.20 లక్షలు వెచ్చించి గ్రంథాలయం ఏర్పాటు చేసి, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉద్యోగార్థులకు చుక్కానిగా నిలుస్తున్న ఈ దంపతులను జిందగీ పలకరించింది. ఆ విశేషాలే ఇవి.. తమ తండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడంతో వాళ్ల ప్రభావం ఈ ఇద్దరిపై పడింది. ఆ స్ఫూర్తితోనే టీచరు కొలువులు సాధించారు. అందుకే వారి జ్ఞాపకార్థంగా వారి పేర్లను తమ గ్రంథాలయానికి పెట్టుకున్నారు. పెద్ద రీడింగ్ హాల్‌కు అజయ్ కుమార్ తండ్రి పేరుతో 'పారుపల్లిసత్యనారాయణ పుస్తక పూదోట' అని,మినీ రీడింగ్ హాల్‌కు దుర్గా భవాని తండ్రి పేరైన 'చావా రామారావు' అని పేరు పెట్టి విజ్ఞానాన్ని అందిస్తున్నారు. పోటీపరీక్షలతోపాటు సాహితీ ప్రియుల కోసం వివిధ భాషలకు చెందిన గ్రంథాలను ఇక్కడ పొందుపరిచారు. 'ఇద్దరం గొప్పగా చదువుకున్నాం. మంచి ఉదోగ్యాల్లో స్థిరపడ్డాం! ఇక సమాజంతో మనకేంటి పని' అని ఏనాడూ అనుకోలేదు ఆ దంప తులు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి.. సమాజ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించారు అజయ్, దుర్గాభవాని. పదవీ విరమణ తర్వాత కూడా అదే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన చావా దుర్గా భవానికి చదువంటే ఇష్టం. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో కూతురును చక్కగా ప్రోత్సహిం చాడు. అలా కష్టపడి 1997లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా కొలువు సాధించింది. అదే జిల్లాకు చెందిన పారుపల్లి అజయ్‌కుమార్ కూడా చదువులో మొదట్నుంచీ చురుకే! ఇంటర్ కాగానే టీటీసీ పూర్తిచేశారు. 1986లో ఎస్‌జీటీ టీచర్‌గా తన ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అజయ్, దుర్గ బంధువులు కావడంతో ఇద్దరికీ పెద్దలు పెండ్లి నిశ్చయం చేశారు.

అజయ్ ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు చదివి జూనియర్ కాలేజీ అధ్యాపకుడిగా పదోన్నతి పొందారు. అధ్యాపకుడిగా రిటైర్ అయ్యారు. తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నా.. దుర్గాభవాని బాల్యంలో ఆటుపోట్లకు కొదువ లేదు. 'బతకలేక బడిపంతులు' అనే ఆ రోజుల్లో.. వాళ్ల కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తరచూ సవాళ్లు విసిరేవి. కొత్త పుస్తకాలు కొనాలన్నా జేబులు తడుముకోవాల్సిన పరిస్థితులు ఉండేవి. సెకండ్ హ్యాండ్ పుస్తకాలు కొని చదువు వెళ్లదీసింది దుర్గా భవాని. మరోవైపు చిన్నప్పుడు అజయ్ కుమార్ పరిస్థితీ దాదాపు ఇంతే! ఇద్దరూ కష్టాలు చూసి పెరిగిన వాళ్లు కావడంతో, వృత్తిలో స్థిరపడిన తర్వాత కష్టాల్లో ఉన్న ఇతరులను ఆదుకోవడం తమ బాధ్యతగా భావించారు. ఉప్పు, పప్పు దానం చేసి గొప్పకు పోలేదు వాళ్లు. విద్యార్థులకు అండగా నిలిచారు. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు, ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు అండగా నిలవాలని భావించారు.

**రూ.20 లక్షలు వెచ్చించి..:** కుటుంబ బాధ్యతలు ఎన్ని ఉన్నా.. ఉన్నంతలో నలుగురికి సాయం చేస్తూ వచ్చారు. రిటైర్ అయ్యాక కూడా పనిచేస్తూనే ఉండాలనే ఆలోచన అజయ్‌ది. తాను రిటైర్ అవ్వగానే భార్యతో 'ఇకనుంచి ఈసామాజానికి మరింత సేవ చేయాలనుంది' అని తన మనసులో మాట చెప్పారు. అందుకు ఆమె కూడా అంగీకరించింది. ఇద్దరూ ఒక్కటిగా ఆలోచించి.. తమలాగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనే వారికి చే యుతనివ్వాలని నిర్ణయానికి వచ్చారు. పదిమందికి డబ్బులివ్వడం తోనో, నాలుగు పుస్తకాలు కొనివ్వడంతోనో తమ బాధ్యత పూర్తవు తుందని అనుకోలేదు. తమ ఇంటినే గ్రంథాలయంగా మార్చారు. ఉద్యోగార్థులు, విద్యార్థులు తమ ఇంటికి వచ్చి కావాల్సినవి చదువుకునేలా ఏర్పాటు చేశారు. అలా వికసించిన విద్యావనమే 'పారుపల్లి సత్యనారాయణ పుస్తక పూదోట'. తమ ఇంట్లోని మొదటి అంతస్తు మొత్తాన్ని గ్రంథాలయంగా మార్చేశారు. రూ.20 లక్షలు వెచ్చించి.. మౌలిక



వసతులు కల్పించడంతోపాటు పుస్తకాలు సమకూర్చారు.

అలా 2019లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. లైబ్రరీ నిర్వహణ, కొత్త పుస్తకాలు తీసుకురావడం ఇవన్నీ అజయ్‌కుమార్ పనులు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ల వివరాలు తెలియపరచడం, సిలబస్ వివరించ డం దుర్గాభవాని కర్తవ్యం. ఇలా ఇద్దరూ కలిసి తమ ఇంటిలో 8000కు పైగా పుస్తకాలను అందుబాటులో ఉంచి.. నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నారు.

**ఎందరికో కొలువులు:** ఖమ్మం చుట్టుపక్కల గ్రామాల నుంచి పోటీపరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఈ గ్రంథాలయం ఓ దేవాలయంతో సమానం. వేలకు వేలు కట్టి కోచింగ్ తీసుకోలేని వారికి ఉచితంగా పుస్తకాలిచ్చి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నారు వీళ్లు. దూరప్రాంతాలకు చెందినవాళ్లు సైతం టౌన్‌లోనే రూమ్ అద్దెకు తీసుకొని నిత్యం ఈ గ్రంథాలయానికి వచ్చి తమ ప్రిపరేషన్ కొనసాగిస్తున్నారు. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు ఇక్కడ చదువుకున్నవాళ్లలో 15 మంది పోలీసు ఉద్యోగాలు, 25 మంది టీచర్ కొలువులు సాధించడంతోపాటు పలువురు నేవీ, ఆర్మీ, రైల్వే లాంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గ్రంథాలయ నిర్వహణకు గానూ ప్రతి నెలా రూ.25 వేలకుపైగా సొంత నిధులు ఖర్చుచేస్తున్నారు అజయ్, దుర్గాభవాని దంపతులు.

భవిష్యత్తులో మరిన్ని సేవలు..:
ప్రతిపనిలో కూడా జవాబుదారీగా ఉండాలనే ఆలోచనతో వాళ్ల సన్నిహితులతో కమిటీ ఒకటి వేసుకున్నారు. ఇక్కడ చదువుకొని ఉద్యోగాలు సాధించిన వాళ్లు ఎంతో కొంత డొనేషన్ రూపంలో పంపుతుంటారు. ఆ డబ్బుతో పుస్తకాలు కొంటుంటారు. ప్రస్తుతం దుర్గాభవాని ఖమ్మం పట్టణంలోనే ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, Printed at MEDCHAL MALKAJGIRI and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur, Editor : KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, Chief Editor : Mare Chinna Babu CONTACT : 9490617567, 94906 17666